# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 233, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -18 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## జమిలి 2029లోనే.. చంద్రబాబు పక్కా సేఫ్.. !



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు సేఫ్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జమిలి ఎన్నికల వ్యవహారంపై స్పష్టత వచ్చింది. వన్ నేషన్-వన్ ఎలక్షన్ నినాదంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టింది. అయితే.. ఈ ప్రకటన తర్వాత.. వైసీపీ పుంజుకునే ప్రయత్నం చేసింది. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్.. జమిలి వస్తుందని.. పార్టీ నాయకులు రెడీ కావాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే కూటమి సర్కారు వైఫల్యాలపై ఆయన నిరసనలకు కూడా పిలుపునిచ్చారు.

## రాష్ట్రాల మధ్య నీటి చిచ్చు
# కాంగ్రెస్ పుణ్యమే:ప్రధాని మోడీ

- కాంగ్రెస్ ఉద్దేశాలకు ఇది కూడా ప్రత్యక్ష నిదర్శనం.
- తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్ట్ (ఇఆర్‌సిపి)లో జాప్యం కాంగ్రెస్ ఉద్దేశానికి ప్రత్యక్ష దాఖలా
- మోడీ రూ. 46400 కోట్లు విలువ చేసే ఇంధన శక్తి, రోడ్, రైల్వేలు, నీటికి సంబంధించిన 24 ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన
- ఒక పరిష్కారం కనుగొనడానికి బదులు కాంగ్రెస్ రాష్ట్రాల మధ్య జల వివాదాలను ప్రోత్సహిస్తూనే ఉంది'



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రైతుల పేరిట ఆ పార్టీ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంటుందని, కానీ వారి కోసం ఏమీ చేయదని, మిగతా..2లో

## జగన్ మీద కోర్టుకు షర్మిల ?





అమరావతి : జగనన్న బాణం అడ్డం తిరిగి చాలా ఏళ్ళు అయింది. ఎదురు తిరిగి అధికారం కూడా దింపేసింది. ఆరు నెలల విపక్షంలో కూడా వైసీపీని టార్గెట్ చేస్తూనే ఉంది. ఏపీసీసీ చీఫ్ హోదాలో షర్మిల నుంచి దూసుకొస్తున్న బాణాలు నేరుగా వైసీపీ మీదకే వస్తున్నాయి. / తన సొంత అన్న జగన్ విషయంలో షర్మిల రాజకీయంగా తేల్చుకోవాల్సిన లెక్కలకూ ఆయనతో వ్యక్తిగతంగా ఉన్న ఆస్తుల వివాదాలకూ మంచి కనెక్షన్ ఉంది. జగన్ ని రాజకీయంగా ఎంత ఇరికిస్తే అంత ఆయన తగ్గుతారని మిగతా..2లో

## 7.3 తీవ్రతతో భారీ భూకంపం..
# ధ్వంసమైన భవనాలు..



న్యూఢిల్లీ :పసిఫిక్ ద్వీప దేశం వనౌటు ను భారీ భూకంపం కుదిపేసింది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న వనౌటు తీరంలో మంగళవారం ఉదయం అత్యంత శక్తిమంతమైన భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 7.3గా నమోదైంది. దేశంలోనే అతిపెద్ద నగరమైన రాజధాని పోర్ట్ విలా కు పశ్చిమాన 57 కిలోమీటర్ల లోతులో మిగతా..2లో

## శబరిమలలో విషాదం..
# ఫ్లైఓవర్‌పై నుంచి దూకి భక్తుడు మృతి



న్యూఢిల్లీ : శబరిమల వద్ద నిన్న ఫ్లై ఓవర్‌పై నుంచి దూకి ఓ భక్తుడు మృతి చెందాడు. మృతి చెందిని కర్ణాటక రాష్ట్రానికి చెందిన కుమారస్వామి(40)గా గుర్తించారు. ఫ్లైఓవర్‌పై నుంచి ఆ భక్తుడు కిందకు దూకాడు. గాయపడిన అతన్ని ప్రత్యేక చికిత్స కోసం కొట్టాయం మెడికల్ కాలేజీకి తరలించారు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది.

## ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి
# : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



అమరావతి : ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యువ వైద్యులకు పిలుపునిచ్చారు. యువ వైద్యులుగా అత్యుత్తమ సేవలందించాలని సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవం సందర్భంగా ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

## మూసీలో కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా..? : ఎమ్మెల్సీ కవిత



వివరాలు 2లో..

హైదరాబాద్ : మూసీ అభివృద్ధి పేరిట ఆ పరివాహక ప్రాంతంలో కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా..? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూటిగా ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో ప్రస్తావించగా.. ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ రూ. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు మాకు నిర్ధిష్టమైన సమాచారం ఉంది. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా..? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించింది. మూసీ కోసం రూ. 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారు. ఒక వేళ కేంద్రాన్ని మిగతా..2లో

# అప్పులపై భట్టి వర్సెస్ హరీశ్...
## ఇద్దరి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు...
### మరోవైపు.. లగచర్ల ఘటనపై అసెంబ్లీ అట్టుడికింది

- లఘుచర్లపై చర్చ ప్రారంభించగానే బీఆర్ఎస్ నేతలంతా ఒక్కసారిగా లేచి ఆగ్రహం వ్యక్తం
- బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై కాంగ్రెస్ నేతలు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తున్నారు
- అప్పుల అంశంపై సభలో ప్రత్యేక చర్చ పెట్టాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా డిమాండ్
- దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీటుగా బదులిచ్చారు
- ప్రభుత్వం హయాంలో చేసిన అప్పులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే సభలో శ్వేతపత్రం విడుదల
- సత్యదూరమైన మాటలతో ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేయొద్దని సూచిన




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి. రైతుకు బేడీలు వేయడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు చేతికి సంకెళ్లు వేసుకొని సభకు హాజరయ్యారు. అలాగే.. బ్లాక్ షర్ట్ ధరించి నిరసనకు దిగారు. సభలోనూ అదే షర్ట్‌తో కూర్చున్నారు.

## పేర్ని నాని రెండో గోదాముపై కూడా అనుమానాలు ఉన్నాయి.. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు



2లో

అమరావతి : పేర్ని నాని వ్యవహారంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. పేర్ని నానికి చెందిన రెండో గోదాములపై కూడా తమకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. గోదాముల్లో స్టాక్స్ తగ్గిందని నవంబర్ 27న మచిలీపట్నం జేఎస్ గోడౌన్స్ చెప్పిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. మూడు వేల బ్యాగుల షార్టేజి కనబడుతుందని చెప్పిందన్నారు. గోదాముల్లో మాయమైన ధాన్యానికి ఎంత విలువైతే అంత డబ్బులు చెల్లిస్తామని పేర్ని నాని సతీమణి జయసుధ లేఖ రాశారని తెలిపారు. పేర్ని నానికి చెందిన రెండో గోడౌన్‌పై కూడా తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఆధారాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. పేర్ని నాని వ్యవహారంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవని ఆయన స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు.

# టార్గెట్ 2026..
# పోలవరం ప్రాజెక్టు గడువు

- అక్టోబర్ 2026 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని లక్ష్యం
- పోలవరం ప్రాజెక్టు ట్రెండ్ మార్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- పోలవరం ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి అన్నారు చంద్రబాబు
- కొత్తగా 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి రానుంది



2లో

అమరావతి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరం పనుల్లో వేగం పెంచింది. నిర్దిష్ట కాలపరిమితితో ప్రణాళికలు రూపొందించి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షిస్తూనే ఉన్నారు.

## లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు



వివరాలు 2లో..

న్యూఢిల్లీ : ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు ఇవాళ లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రశేపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరఫున ఎంతమంది సభ్యులు ఉంటారో మిగతా..2లో

## ఆ నిర్మాణాలు కూల్చం.. హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు



వివరాలు 2లో..

హైదరాబాద్ : ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో వందలాది మందికి ఊరట లభించిందని చెప్పొచ్చు. హైడ్రా తీసుకున్న నిర్ణయంతో చాలా మందిలో నెలకొన్ని అనుమానాలు తొలగాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ నేడు మీడియాతో మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. కూల్చివేతలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని ఈ సందర్భంగా రంగనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం కాముని చెరువు, మైసమ్మ చెరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే మాట్లాడుతూ ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు. హైడ్రా ఏర్పాటుకాకముందు మిగతా..2లో

## జమిలి 2029లోనే.. చంద్రబాబు పక్కా సేఫ్.. !

మొదటి పేజి తరువాయి

ఇక, జగన్ ప్రకటనతో అందరూ.. జమిలి వచ్చేస్తుందని అనుకున్నారు. 2027-28 మధ్యలోనే అంటే.. కూట మి సర్కారు కాల పరిమితి ఇంకా ఏడాది సమయం ఉందనగానే.. జమిలి ఎన్నికలు వచ్చేస్తాయని అనుకు న్నారు. ఇక, వైసీపీ పుంజుకుంటుందని కూడా లెక్కలు వేసుకున్నారు. ఇదే విషయాన్ని మాజీ మంత్రి, ఇటీవల వైసీపీ రాజీనామా చేసిన అవంతి శ్రీనివాసరావు కూడా చెప్పుకొచ్చారు. జమిలి వస్తున్నందునే.. తమ నాయకుడు నిరసనలకు పిలుపునిచ్చారని అన్నారు. కానీ, సీఎం చంద్రబాబు మాత్రం 2019లోనే జమిలి ఎన్నికలు వుంటాయని ఇటీవల చెప్పారు. కానీ, దీనిపై అనేక సందేహాలు ముసురుకున్నాయి. 2019 అయితే.. చంద్రబాబుకు అనుకూలం కాబట్టి(అంటే తన ఐదేళ్ల పాలన సంపూర్ణం అవుతుంది) ఆయన అలా చెప్పారంటూ వ్యాఖ్యానాలు వినిపించాయి. కేంద్రంలోని మోడీ సర్కారు తనకు అనుకూలంగా ఉన్న సమయాన్ని చూసుకుని అడుగులు వేస్తుందని అన్నారు. ఈ క్రమంలో 2027-28 మధ్యే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందన్న చర్చ నడిచింది. అయితే.. ఇప్పుడు పార్లమెంటు పరంగా చూసుకుంటే.. జమిలి ఎన్నికల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టిన తర్వాత.. దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదిస్తారు. దీనిపై అధ్యయనానికి ఏడాది సమయం ఉంటుంది. ఆ తర్వాత.. రాష్ట్రాలకు తీర్మానాలు చేయాలని సూచనలు చేస్తారు. అనంతరం.. ఉభయ సభల్లోనూ చర్చించి.. రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు మరో రెండేళ్ల సమయం వస్తుంది. అంటే.. మొత్తంగా 2028 చివరి నాటికి ఈ బిల్లు ఆమోదం పొంది .. చట్టంగా మారే అవకాశం కనిపిస్తోంది. కాబట్టి 2029లోనే ఎన్నికలు రానున్నాయని జాతీయ మీడియా వర్గాల చర్చ. దీంతో సీఎం చంద్రబాబు సేఫ్ అయినట్టే కదా.. అంటున్నారు.

## జగన్ మీద కోర్టుకు షర్మిల ?

మొదటి పేజి తరువాయి

అపుడు తాను వ్యక్తిగతంగానూ రాజకీయంగానూ జయించవచ్చు అన్నది షర్మిల మార్క్ వ్యూహం. అందుకే ఆమె ఎందరు చెప్పినా ఎక్కడా తగ్గడం లేదు. జగన్ నే అజెండాగా చేసుకుని ముందుకు సాగుతున్నారు. జగన్ ని ఏదో విధంగా బదనాం చేయాలని చూస్తున్నారు. ఆమెకు ఇపుడు చేతికి అంది వచ్చిన అస్త్రం అదానీ కేసు. అందులో జగన్ పేరు ఉందని వార్తలు రావడంతో కొన్నాళ్ల పాటు ఏపీలో రాజకీయంగా కలకలం రేగింది. అయితే అది అంతలోనే చప్పబడిపోయింది కూడా. ఇక ఇదే విషయం మీద పార్లమెంట్ లోనూ విపక్షం రచ్చ చేసినా కథ అలాగే ఉంది. అయితే అదానీ వ్యవహారంలో చంద్రబాబు జగన్ మీద కేసులు పెడతారని షర్మిల ఆశించింది. ఆ విధంగా డిమాండ్ చేసింది. కానీ అనుకున్నది జరగలేదు అని అంటున్నారు. అందుకే ఆమె పదే అదే చంద్రబాబుని ఈ కేసు విషయమై ప్రశ్నిస్తున్నారు. జగన్ కి అదానీ కంపెనీల నుంచి 1750 కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చారంటూ పెద్ద ఎత్తున వార్తలు వస్తున్న చంద్రబాబు ఎందుకు ఏపీలో అదానీతో గత ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయడం లేదు అని షర్మిల లేటెస్ట్ గా ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. కేవలం తనకు ముడుపులు ఇచ్చారన్న కారణంతోనే జగన్ నాడు ఏపీ ప్రజల మీద 1.5 లక్షల కోట్ల రూపాయల ఆర్థిక భారాన్ని మోపారని ఆమె విమర్శించారు. ఈ విషయంలో చంద్రబాబు వెంటనే విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. జగన్ విషయంలో వచ్చిన ఆరోపణల నిగ్గు తేల్చాలని కూడా కోరారు. ఒకవేళ చంద్రబాబు అందుకు సిద్ధపడకపోతే మాత్రం తానే కోర్టుకు వెళ్తాను అని ఆమె అల్టిమేట్ గానే ప్రకటించేశారు. ఇక షర్మిల జగన్ మీద ఏకంగా కోర్టుకు వెళ్తాను అంటూ చేసిన ఈ ప్రకటన అయితే రాజకీయంగా చర్చకు తావిస్తోంది. జగన్ సొంత సోదరుడు అయినా ఆమె ఆస్తుల వివాదం మొదలైనప్పటి నుంచి రాజకీయంగా ముందుకు వచ్చారు. అన్న మీదనే పోరాటం సాగిస్తున్నారు. ఇపుడు ఆమె మరింతగా ముందుకు వెళ్ళి జగన్ మీద న్యాయ పోరాటం అని చెబుతున్నారు అంటే ఇపుడు వైసీపీ ఏమి చేస్తుంది అన్నది చూడాలని అంటున్నారు. తన మీద అసత్య కథనాలు ప్రసారం చేశారని రెండు పత్రికల మీద జగన్ పరువు నష్టం దావా వేస్తూ కోర్టుకు వెళ్లారు. మరి ఇదే ముడుపుల భాగోతం మీద షర్మిల కోర్టుకు వెళ్తాను అంటున్నారు. ఇపుడు వైసీపీ ఏమి చేస్తుంది అన్నది చూడాల్సి ఉంది. ఏది ఏమైనా జగన్ చుట్టూనే తన రాజకీయం తిప్పుకుంటూ వస్తున్న షర్మిల ఇపుడు అల్టిమేట్ దూకుడునే చూపించాలని అనుకుంటున్నారు.

### 7.3 తీవ్రతతో భారీ భూకంపం..

## ధ్వంసమైన భవనాలు..

మొదటి పేజి తరువాయి

ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించారు. 7.3 తీవ్రత తర్వాత ఇదే ప్రాంతంలో పలు మార్లు 5.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం ధాటికి ఎత్తైన భవనాలు ఊగిపోయాయి. అనేక భవనాలు, కార్లు దెబ్బతిన్నాయి. పోర్ట్ విలాలోని యూఎస్, యూకే, ఫ్రాన్స్ సహా పలు దేశాల రాయబార కార్యాలయాలు ఉన్న భవనం ధ్వంసమైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఈ భూకంపం ఘటనలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## శబరిమలలో విషాదం..

## ఫ్లైఓవర్‌పై నుంచి దూకి భక్తుడు మృతి

మొదటి పేజి తరువాయి

సన్నిధానం నుంచి మళికప్పురం వెళ్లే ఫ్లైఓవర్ పై నుంచి భక్తుడు కిందకు దూకాడు. అతడికి మానసిక సమస్యలున్నట్లు కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.శబరిమల ఆదాయం గతేడాది కంటే భారీగా పెరిగింది. ఈ సీజన్‌లో 29 రోజుల్లో 163.89 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తుంది. క్రితంసారి ఇదే సమయంలో రూ.141.13 కోట్లుగా ఉంది. ఈ ఏడాది 22 కోట్లకు పైగా ఆదాయం పెరిగింది. అరవణ(ప్రసాదం) విక్రయం ద్వారా కూడా ఎక్కువ ఆదాయం వస్తుంది. 80 కోట్ల రూపాయలకు పైగా అరవణ అమ్ముడుపోయింది. గతేడాదితో పోలిస్తే కూడా రూ.8 కోట్లకు పైగానే వచ్చాయి. ఈ సీజన్‌లో 29 రోజుల్లో 22 లక్షల మందికి పైగా భక్తులు రాగా, గతేడాది ఇది దాదాపు 18 లక్షలు మంది భక్తులు వచ్చారు.ఈసారి నాలుగు లక్షల మందికి పైగా భక్తులు ఎక్కువ వచ్చినట్లు ట్రావెన్ కోర్ దేవస్వోమ్ బోర్డు అధ్యక్షుడు ప్రశాంత్ తెలిపారు. భక్తుల రద్దీ పెరిగినప్పటికీ ఎలాంటి ఫిర్యాదులు లేకుండా ప్రతి ఒక్కరికీ దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్ల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా అరవణను సరఫరా చేసినట్లు, ఫలితంగా ఆదాయం పెరిగిందని ఆయన తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశాంత్ ప్రశంసించారు.శబరిమలకు ప్రస్తుతం ఎలాంటి వాతావరణ హెచ్చరికలు జారీ కాలేదు. సన్నిధానం, పంపా, నిలక్కల్‌లో ఈరోజు రేపు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి వర్షాలు మాత్రమే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. డిసెంబరు 22న ఉదయం 6 గంటలకు తంగయాంగి ఊరేగింపు అరన్ముల నుండి బయలుదేరుతుంది. 25వ తేదీ సాయంత్రం 5 గంటలకు సన్నిధానం చేరుకుంటారు. సాయంత్రం 6.30 గంటలకు తంగయంగి చార్తితో దీపారాధన నిర్వహిస్తారు. 23, 24 తేదీల్లో పోలీసులు, దేవస్వం బోర్డు ఉద్యోగులచే కర్పూరాళి నిర్వహిస్తారు.

### ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

## : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటి పేజి తరువాయి

ప్రతి రోగికి వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయంగా ఉండాలని కోరారు. పట్టాలు పొందిన యువ వైద్యుల్లో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారనని, భారత మహిళలు, యువతులు అన్ని రంగాల్లో ఉన్నతి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పూర్తి ఆరోగ్యంపై దృష్టిని సారించాలని, ప్రాణాపాయాలు, యోగాసనాలు చేయాలన్నారు. ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి డాక్టర్ల సేవలు మరువలేనివని,ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్‌టెక్‌గా మారిపోయిందని అన్నారు. మంగళగిరికి 10 ఎకరాలు ఇస్తామని, అవ కాశముంటే తనకు ఇక్కడ చదువుకోవాలని ఉందని పేర్కొన్నారు. కొలనుకొండలో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలని భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు ఆయూష్, ప్రకాష్‌రావు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పేర్ని నాని రెండో గోదాముపై కూడా అనుమానాలు ఉన్నాయి..

### ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



రూల్ ఆఫ్ లా ఇంప్లిమెంట్ కావాల్సిందేనని తెలిపారు. అనవసరంగా ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని.. తప్పు చేసిన ఎవర్నీ ఈ ప్రభుత్వం వదలదని స్పష్టం చేశారు. ప్రతి గోడౌన్‌లో ఎంత స్టాక్ ఉందో లెక్కలు తీయడం మొదలుపెట్టామని తెలిపారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. పేర్ని నానికి లుక్‌అవుట్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో వైసీపీ నేతలు పరామర్శించడాన్ని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తప్పుబట్టారు. రూ.90 లక్షల విలువైన 187 టన్నుల బియ్యాన్ని పేర్ని నాని కుటుంబం తినేసిందని దుయ్యబట్టారు. అందుకే పేర్ని నాని కుటుంబమంతా పరారీలోనే ఉందని పేర్కొన్నారు. దొంగ అయిన పేర్ని నానికి పరామర్శలు విడ్డూరమని విమర్శించారు. పేదల బియ్యం నొక్కేసి పేర్ని నాని నీతి కబుర్లు చెబుతున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఆయనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండిపడ్డారు. పేర్ని నాని వ్యవహారంతో వైసీపీ మొత్తం దొంగల పార్టీనే అని అర్థమవుతుందని విమర్శించారు.

# అప్పులపై భట్టి వర్సెస్ హరీశ్.. ఇద్దరి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు..




/ మరోవైపు.. లగచర్ల ఘటనపై అసెంబ్లీ అట్టుడికింది. ప్రధాన ప్రతిపక్షం అయిన బీఆర్ఎస్ సభ్యుల నిరసనలు, నినాదాలతో అసెంబ్లీ హోరెత్తింది. రాష్ట్రంలో పర్యాటక విధానాంపై మంత్రి జూపల్లి కృష్ణారావు లఘుచర్లపై చర్చ ప్రారంభించగానే బీఆర్ఎస్ నేతలంతా ఒక్కసారిగా లేచి ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతుల నిర్బంధం, అరెస్టులపై చర్చించాలని నిలదీశారు. దీనికి స్పీకర్ అంగీకరించలేదు. దీంతో ప్లకార్డులను ప్రదర్శిస్తూనే నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకొచ్చి నిరసనకు దిగారు. ఇక.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. అప్పుల విషయంలో సభలో మాజీమంత్రి హరీశ్, డిప్యూటీ సీఎం భట్టి అన్నట్లుగా సాగింది. శాసనసభ సమావేశాల్లో భాగంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఇద్దరు నేతల మధ్య తీవ్ర వాదన జరిగింది. ముందుగా బీఆర్ఎస్ హరీశ్‌రావు మాట్లాడారు. ఆర్‌బీఐ వివరాల ప్రకారం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్లు అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఐదేళ్ల పాలన పూర్తిచేసే సరికి ఈ ప్రభుత్వం చేసిన అప్పు రూ.6.36 లక్షలకు చేరుతుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై కాంగ్రెస్ నేతలు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మా ప్రభుత్వం హయాంలో రూ.4,17,496 కోట్ల అప్పు చేస్తే.. రూ.7 లక్షల కోట్ల పైచిలుకు అంటూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. దీనిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. అప్పుల అంశంపై సభలో ప్రత్యేక చర్చ పెట్టాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హామీల అమలు తమకు పెద్ద సమస్య కాదన్న భట్టి.. ఇప్పుడు అప్పుల పేరు చెప్పి వాటి అమలును తప్పించుకుంటున్నారని ఆరోపించారు. దీనికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దీటుగా బదులిచ్చారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన అప్పులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే సభలో శ్వేతపత్రం విడుదల చేసినట్లు చెప్పారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటి తాము అప్పులు చేయడం లేదని పేర్కొన్నారు. స్పీకర్ అనుమతి ఇస్తే ఈ అంశంపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని వివరించారు. ఈ క్రమంలో హరీశ్‌రావుపై ఆగ్రహం ఫైర్ అయ్యారు. సత్యదూరమైన మాటలతో ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. సభను తప్పుదోవ పట్టించొద్దని, గత ప్రభుత్వం లోపాలను ప్రజలకు తెలియజెప్పేందుకు తాము సిద్ధం ఉన్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూంలు ఇచ్చారా అని నిలదీశారు. తాము తీసుకున్న అప్పుల విషయంలో దాచుకోకుండా చెప్పామని, కానీ.. మీరు మాత్రం దాచిపెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.52వేల కోట్ల అప్పు చేసిందని భట్టి వివరించారు. బీఆర్ఎస్ ఆరోపిస్తున్నట్లు రూ.1.27 లక్షల కోట్లు అబద్ధమని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన అప్పుల్లోనే గడిచిన ఏడాది కాలంలో రూ.66 కోట్లు తీర్చామని చెప్పారు. రూ.40వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉండగా.. అందులో నేటికి రూ.20వేల కోట్లు క్లియర్ చేసినట్లు తెలిపారు. హరీశ్‌రావుకు ఏనాడూ నిజం చెప్పే అలవాటు లేదని భట్టి మండిపడ్డారు. సందర్భంగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతుండగా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను డిప్యూటీ స్పీకర్ అంటూ తడబడ్డారు. వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కలగచేసుకొని.. డిప్యూటీ సీఎం అంటూ హరీశ్‌రావుకు గుర్తుచేశారు. 'సారీ..' అంటూ హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'భవిష్యత్తులో భట్టి విక్రమార్క సీఎం అవుతారేమో.. మంచిదే కదా. సీఎం కావాలని కోరుకుంటున్నాము' అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో సభ్యులు కాసేపు నవ్వుకున్నారు.

## లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

మొదటి పేజి తరువాయి

స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది. కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్టు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది.

రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ

అసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమిలో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలు 2029లోనే అంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. అలాగే, తన పూర్తి పదవీకాలాన్ని వదులుకోవడానికి ప్రధాని మోదీ సిద్ధంగా లేరని, ఈ క్రమంలో 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, 2027లో, 2028లో కూడా జమిలి ఎన్నికల నిర్వహణను కొట్టిపారేయలేమని, బిల్లు చట్టంగా మారాక, ఇది అంత కష్టతరమైన పనేమీకాదని మరికొందరు వాదిస్తున్నారు. ఇదిలాఉండగా.. సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత సమావేశమయ్యే తొలి లోక్‌సభ సమావేశంలో జమిలి బిల్లును రాష్ట్రపతి నోటిఫై చేయాలని, ఆ రోజును అపాయింటెడ్ డేగా తీసుకొంటే.. ఆ తర్వాత ఐదేండ్లకు జమిలి ఎన్నికలు నిర్వహిస్తారన్న వాదనను కూడా కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. ఇదేజరిగితే, జమిలి ఎన్నికలు 2034లోనే జరుగొచ్చని ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు.

### ఆ నిర్మాణాలు కూల్చం.. హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఉన్న నిర్మాణాలను పట్టిచుకోబోమని, వాటి జోలికి వెళ్లమని రంగనాథ్ స్పష్టం చేశారు. జూలై తర్వాత కడుతున్న అక్రమ కట్టడాలనే కూల్చివేస్తామన్నారు. గతంలో అనుమతులు తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న వాటి వైపు కూడా వెళ్లబోమని అన్నారు. కానీ.. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటిని మాత్రం తప్పకుండా కూల్చివేస్తామని హెచ్చరించారు. అలాగే.. కొత్తగా తీసుకున్న అనుమతులను సైతం హైడ్రా తనిఖీలు చేస్తుందని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు అనుగుణంగా హైడ్రా పనిచేస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఎప్పుడూ పేదవారి పక్షమేనని చెప్పారు. చిన్న వారి జోలికి ఎప్పుడూ పోమని, ఇప్పటివరకు కూడా పోలేదని వెల్లడించారు. తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు అప్పీల్ చేశారు. హైదరాబాద్‌లో చెరువులు, నాలాలతో పాటు ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకే హైడ్రా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైడ్రా ఏర్పాటు నుంచి అక్రమార్కుల గుండెల్లో బుల్డోజర్లు పరుగెత్తాయి. చెరువులు, నాలాలు ఆక్రమించి కట్టిన నిర్మాణాలను ఎక్కడికక్కడ కూల్చివేసిన సంగతి తెలిసిందే. హైడ్రా ఏర్పాటు నుంచి వందలాది నిర్మాణాలను కూల్చివేసింది. అయితే.. ఇప్పటివరకు కూడా పేదల జోలికి పోలేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టంచేశారు. రంగనాథ్ ప్రకటన కొంత మందికి ఊరటకలిగించనుంది. మరోవైపు.. హైడ్రాపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గిందా అన్న కామెంట్స్ సైతం వినిపిస్తున్నాయి. మొన్నటివరకు అక్రమ కట్టడాలను వదిలేది లేదని సీఎం రేవంత్, హైడ్రా స్పష్టం చేసింది. కానీ.. ఇప్పుడు పాత కట్టడాల జోలికి వెల్లబోమని చెప్పుకొచ్చారు. దాంతో వెనకడుగు వేసినట్లే అర్థం చేసుకోవచ్చన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### మూసీలో కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు

### ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా..? : ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజి తరువాయి

సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు..? సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే%ßా% ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతాం అని కవిత హెచ్చరించారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోంది. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవసస్తవమని స్పష్టమవుతోంది. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోంది%ßా% ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంది. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత సూచించారు.

### రాష్ట్రాల మధ్య నీటి చిచ్చు కాంగ్రెస్ పుణ్యమే:ప్రధాని మోడీ

మొదటి పేజి తరువాయి

ఇతరులనూ చేయనివ్వదని ప్రధాని మోడీ ఆరోపించారు. తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్ట్ (ఇఆర్‌సిపి)లో జాప్యం కాంగ్రెస్ ఉద్దేశానికి ప్రత్యక్ష దాఖలా అని ఆయన విమర్శించారు. జైపూర్‌లోని దాడియాలో ఒక బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్టును కాంగ్రెస్ సుదీర్ఘ కాలం ఆలస్యం చేసింది. కాంగ్రెస్ ఉద్దేశాలకు ఇది కూడా ప్రత్యక్ష నిదర్శనం. వారు రైతుల పేరిట పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంటారు. కానీ, వారు రైతుల కోసం ఏమీ చేయరు, ఇతరులనూ చేయనివ్వరు' అని విమర్శించారు. రాజస్థాన్ ప్రభుత్వం ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన 'ఏక్ వర్ష్ పరిణామ్ ఉత్కర్ష్' కార్యక్రమంలో మాట్లాడిన మోడీ రూ. 46400 కోట్లు విలువ చేసే ఇంధన శక్తి, రోడ్, రైల్వేలు, నీటికి సంబంధించిన 24 ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. పార్వతి, కాళీసింధ్, చంబల్ ప్రాజెక్ట్ రాజస్థాన్‌లో 21 జిల్లాలకు సాగు నీరు, తాగు నీరు సౌకర్యం కల్పించడమే కాకుండా రాజస్థాన్, మధ్య ప్రదేశ్ రెండింటి అభివృద్ధిని వేగిరపరుస్తుందని ప్రధాని తెలియజేశారు. చర్చలను ప్రోత్సహించడం బిజెపి విధానం కాగా, కాంగ్రెస్ రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను ప్రోత్సహిస్తూనే ఉందని ఆయన చెప్పారు. 'బిజెపి విధానం చర్చలే, సంఘర్షణ కాదు. మేము సహకారాన్ని విశ్వసిస్తాం, ప్రతికూలతను కాదు. మాకు పరిష్కారాలపై నమ్మకం ఉంది, అవరోధాలపై కాదు. అందువల్ల మా ప్రభుత్వం తూర్పు రాజస్థాన్ కాలువ ప్రాజెక్టును ఆమోదించి, విస్తరించింది కూడా. మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లలో బిజెపి ప్రభుత్వాలు ఏర్పడిన వెంటనే పార్వతి కాళీసింధ్ చంబల్ ప్రాజెక్టుపై ఒప్పందం కుదుర్చుకోవడమైంది' అని మోడీ తెలిపారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నర్మద నీటిని సరఫరా చేసేందుకు భారీ ప్రచారోద్యమాన్ని ప్రారంభించానని ప్రధాని మోడీ తెలియజేశారు. దానిని నిలువరించేందుకు కాంగ్రెస్, కొన్ని ఎన్‌జిఒలు రకరకాల ఎత్తుగడలు వేశాయని ఆయన ఆరోపించారు. 'కాంగ్రెస్ నీటి సమస్యలు తగ్గించాలని ఎన్నడూ కోరుకోదు.. మన నదుల జలాలు సరిహద్దుల పొడుగునా ప్రవహిస్తుంటాయి, కానీ మన రైతులు వాటి ప్రయోజనాల పొందలేదు. ఒక పరిష్కారం కనుగొనడానికి బదులు కాంగ్రెస్ రాష్ట్రాల మధ్య జల వివాదాలను ప్రోత్సహిస్తూనే ఉంది' అని ఆయన చెప్పారు. ఎన్నికలు జరిగిన వివిధ రాష్ట్రాల్లో బిజెపి భారీగా ప్రజల మద్దతు పొందుతున్నదని కూడా ప్రధాని మోడీ తెలిపారు. 'బిజెపి ఒక రాష్ట్రం తరువాత మరొక రాష్ట్రంలో భారీగా ప్రజల మద్దతు పొందుతున్నది. లోక్‌సభలో వరుసగా మూడవ విడత దేశానికి సేవ చేసే అవకాశాన్ని బిజెపి దేశం ఇచ్చింది. గడచిన 60 ఏళ్లలో దేశంలో ఇది సంభవించలేదు' అని మోడీ చెప్పారు. 'ప్రస్తుతం బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు సుపరిపాలనకు చిహ్నంగా మారుతున్నాయి. బిజెపి ఏ తీర్మానం చేసినా దానిని నెరవేర్చేందుకు నిజాయతీగా కృషి చేస్తుంటుంది. ఇప్పుడు దేశ ప్రజలు బిజెపి సుపరిపాలనకు గ్యారంటీ అని అంటున్నారు' అని ఆయన పేర్కొన్నారు. రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సారథ్యంలోని బిజెపి ప్రభుత్వం కృషిని కూడా మోడీ కొనియాడారు.

# టార్గెట్ 2026.. పోలవరం ప్రాజెక్టు గడువు

మొదటి పేజి తరువాయి

పోలవరం ప్రాజెక్టు ట్రెండ్ మార్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు డెడ్‌లైన్లు పెరుగుతూ పోయాయి. కానీ చంద్రబాబు ప్రాజెక్ట్ డెడ్‌లైన్ కుదించారు. అక్టోబర్ 2026 కల్లా ప్రాజెక్టును పూర్తిచేయాలని ఆదేశించారు. పనుల్లో వేగం పెంచారు. టార్గెట్ 2026.. పోలవరం ప్రాజెక్టు గడువు కుదింపు.. బుల్లెట్ స్పీడ్‌తో ప్రాజెక్ట్ పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి అన్నారు చంద్రబాబు. ఈ ప్రాజెక్ట్ తో 7లక్షల 20వేల ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుందన్నారు. 28 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు. కొత్తగా 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి రానుంది. అక్టోబర్ 2026 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులను స్వయంగా పరిశీలించారు సీఎం చంద్రబాబు. పోలవరం గ్యాప్-1 పనులను పర్యవేక్షించారు. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన చంద్రబాబు.. పనుల పురోగతిపై ఆరా తీశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం పనులు ఎంత ఆలస్యమైతే ఏపీ ప్రజలకు అంత నష్టమని, అందుకే వేగంగా ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు అని చంద్రబాబు అన్నారు. పోలవరం పూర్తిచేసి నదులను అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణానదికి అనుసంధానం చేశామన్నారు చంద్రబాబు. గొల్లపల్లి రిజర్వాయర్ వస్తే చాలా వరకు ఇబ్బంది ఉండదన్నారు. వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుందన్నారు. అక్కడి నుంచి బనకచర్లకు నీటిని తీసుకెళ్లొచ్చన్నారు. ప్రాజెక్టుకు 50లక్షల క్యూసెక్కులు డిశ్చార్జ్ చేసే సామర్థ్యం ఉందన్నారు. 93 మీటర్లు డయాఫ్రం వాల్ అత్యంత ఎత్తయిన స్పిల్ వే గేట్లు ఏర్పాటు చేస్తున్నాని సీఎం తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ తో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. 2014 నుంచి 2019 వరకు రేయింబవళ్లు పనిచేశామని, ముందుజాగ్రత్త చర్యతో 2014లో సీఎం కాగానే ఏడు ముంపు మండలాలు ఇవ్వకపోతే ప్రమాణం చేయమని చెప్పాననన్నారు. ఒక్కరోజులో స్పిల్ చానల్ లో 32వేల 215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ రికార్డును బ్రేక్ చేశామని చంద్రబాబు తెలిపారు. ఎగువ దిగువ కాఫర్ డ్యాములు రెండూ పూర్తి చేసి, డయాఫ్రం వాల్ ను 414 రోజుల్లో పూర్తిచేయగలిగామని పేర్కొన్నారు. 2కిలోమీటర్ల పొడువుతో దాదాపు 100 మీటర్ల డయాఫ్రం వాల్‌కు శ్రీకారం చుట్టారు. ప్రతి పనిని పీపీఏ , సెంటర్ వాటర్ కమిషన్ అనుమతిస్తూ వచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు. 72 శాతం పనులు గతంలో తాము అధికారంలో ఉండగానే పూర్తిచేశామని తెలిపారు. 28 సార్లు క్షేత్రస్థాయి పరిశీలన చేశానని, 82 సార్లు వర్చువల్ సమీక్షలు చేశానని, సోమవారాన్ని పోలవరంగా చేసుకుని సమీక్షలు నిర్వహించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే పోలవరం పనులు ఆగిపోయాయన్నారు చంద్రబాబు. రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజక్టును సర్వనాశనం చేశారని చంద్రబాబు ఫైర్ అయ్యారు. ఆగస్టు, అక్టోబర్ లో వరదలకు డయాఫ్రంవాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దాని తర్వాత పోలవరం నిర్వీర్యమైందని చంద్రబాబు అన్నారు. జగన్ అసమర్థత, అవగాహనరాహిత్యం, అవినీతి కలిపి ప్రాజెక్టును నాశనం చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం ప్రాజెక్టు పనులు మళ్లీ పట్టాలెక్కాయన్నారు చంద్రబాబు. అక్టోబర్ 2026 కల్లా ప్రాజెక్టును పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజల కలను సాకారం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆంధ్రుల జీవనాడి.. పోలవరం ప్రాజెక్ట్.. నిర్మాణ దశను దాటలేక దశాబ్దాల తరబడి అపసోపాలు పడుతూనే ఉంది. ప్రభుత్వాలు మారినా కొత్తకొత్త సమస్యలతో నిర్మాణంలో అంతులేని జాప్యం తప్పడం లేదు. కొత్త సమస్యల్లో అతికొత్త సమస్య ఏంటంటే.. ప్రాజెక్టు



దగ్గర గోదావరి లోపల నిర్మించిన డయాఫ్రం వాల్ భారీ వరదలకు దెబ్బతినడం..! 2018లో ఉభయగోదావరి జిల్లాల పరిధిలో గోదావరి నదీ గర్భంలో 93.5 మీటర్ల లోతులో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ ఇది. రెండు సీజన్లలో 412 రోజుల కాల వ్యవధిలో పూర్తయినప్పటికీ 2020 తర్వాత వచ్చిన వరదల కారణంగా దెబ్బతినింది. దీంతో దీని మీద నిర్మించాల్సిన మెయిన్ డ్యామ్ పనులు ఆగిపోయాయి. ఇటీవలే మళ్లీ సీఎంగా బాధ్యతలు తీసుకున్న చంద్రబాబు కొత్త డయాఫ్రమ్ వాల్‌పై దృష్టి పెట్టారు. విదేశీ నిపుణుల సలహాలు-సూచనలతో ముందుకెళ్లాలని నిర్ణయించారు. కేంద్ర జలసంఘం సీఈ విజయ్ శరన్ అధ్యక్షతన ముగ్గురు విదేశీ నిపుణులతో పరిశీలన బృందం ఏర్పాటైంది. రాష్ట్రానికి వచ్చిన విదేశీ నిపుణుల బృందం.. పోలవరంపై మేథోమథనం చేసింది. రెండురోజుల పాటు ఎగువ-దిగువ కాపర్ డ్యామ్ నిర్మాణాలను పరిశీలించింది. దీనికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ చూసి, పోలవరం ఆథారిటీ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపింది.గ్యాప్-2లో డయాఫ్రం వాల్ ప్లాట్‌ఫాం, వాల్ నిర్మాణానికి అవసరమైన ఓడోమీటర్లు, కొత్త వాల్ నిర్మాణం కోసం ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ కుడివైపు జరుగుతున్న మట్టి పనులు, దిగువ కాఫర్ డ్యాం వద్ద డీవాటరింగ్ పనులు.. అన్నిటినీ నిశితంగా పరిశీలించారు. ఢిల్లీ నుంచి వర్చువల్ విధానంలో కేంద్ర జలసంఘం ఛైర్మన్ కూడా ఈ సంప్రదింపుల్లో పాల్గొన్నారు. అటు.. ఆఫ్రి సంస్థ సిద్ధం చేసిన కొత్త డయాఫ్రమ్ వాల్, ప్రధాన డ్యామ్ డిజైన్లపై చర్చించింది. పాత డయాఫ్రం వాల్‌కు ఎగువన 6 మీటర్ల దూరంలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని, ఇసుక సాంద్రత పెంచి మరింత గట్టిదనం తీసుకొచ్చేలా చర్యలు తీలుసుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చారు. నిపుణుల భేటీ తర్వాత సీఎం చంద్రబాబు క్షేత్ర స్థాయిలో పోలవరం పర్యటిస్తూ, పనులను వేగవంతం చేస్తున్నారు. ఇక పోలవరం పూర్తైతే ఏపీ రూపురేఖలే మారిపోతాయి. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందా%ßా% అని రాష్ట్ర విభజన జరిగిన రోజు నుంచి అంతా ఆశగా ఎదురుచూస్తున్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## సుస్థిరాభివృద్ధి స్థిరీకరణ పై
# అధికారులకు ప్రజాప్రతినిధులకు శిక్షణ

రేపల్లె డిసెంబర్ 17 జనం రిపోర్టర్: నిజాంపట్నం మండలంలో సుస్థిర అభివృద్ధి స్థానికీకరణ గురించి శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. సుస్థిర అభివృద్ధి గురించి 17 అంశాలను 9 టీములుగా విభజించి పేదరిక ని ర్మూలన, ఆరోగ్యకరమైన గ్రామము, బాలహిత పంచాయితీ, సమృద్ధి నీరు కలిగి ఉండటం, స్వతంత్ర వనరులు కలిగి ఉండటం, సామాజిక న్యాయం మరియు సామాజిక భద్రత పారదర్శకత కలిగిన పరిపాలన కలిగి ఉండటం మహిళా స్వావలంబన గల పంచాయతీలుగా తీర్చిదిద్దుటకు శిక్షణ ఏర్పాటు చేయడమైనది. ఈ శిక్షణకు ముఖ్యఅతిథిగా బాపట్ల ఈ టి సి ప్రిన్సిపల్ గారు డి వెంకట్రావు విచ్చేసినారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి , ఈవోపీఆర్డి ఎం రవిశంకర్ , సీడీపీఓ , , మండల ఎడ్యుకేషన్ అధికారి వారు, మరియు గ్రామ సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మరియు రిసోర్స్ పర్సన్ పాల్గొన్నారు

# తొలిదశలో 30 కోట్లతో ఏజెన్సీ రోడ్లుకు మహర్దశ



రాజవొమ్మంగి,రంపచోడవరం డిసెంబర్ 17 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అతికొద్ది కాలంలోనే రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి రోడ్లు,ఇతర సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పి నియోజకవర్గ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు తయారు చేసి అందించడం కీలక పాత్ర పోషించారు అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రంపచోడవరం నియోజకవర్గానికి తొలి విడతగా 30 కోట్ల రూపాయలతో 7 రోడ్లు మంజూరు అయ్యాయని దాని నిమిత్తం మంగళవారం మారేడుమిల్లి మండలంలో మారేడుమిల్లి నుంచి చింతలపూడి రోడ్డు పూర్తిగా పాడైపోయిన 12.2 కిలో మీటర్ల మేర రోడ్లుకు 8.55 కోట్లతో తారు రోడ్డుకు ఎమ్మెల్యే శిరీషా దంపతులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్,తెలుగుయువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్,తెలుగుదేశం పార్టీ మారేడుమిల్లి మండలాధ్యక్షులు గురుకు శేష కుమార్,పార్టీ ప్రధాన కార్యదర్శి పొడియం శ్రీను బాబు,టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బీశెట్టి అప్పాజీ,ఉపాధ్యక్షులు కర్రి సన్యాసి రెడ్డి,దూడ సువర్ణ కుమార్,రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు



పల్లాల రాజ్ కుమార్ రెడ్డి,మారేడుమిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు మల్లా దుర్గప్రసాద్,యూత్ ప్రెసిడెంట్ బీశెట్టి సత్య,కళ్యాణ్, బిజెపి నియోజకవర్గ నాయకులు భారతి,బుల్లి కొండలు దొర,రంపచోడవరం,మారేడుమిల్లి మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు రేవుల రామకృష్ణారెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి రామి రెడ్డి, ప్రజా ప్రతినిధులు,అధికారులు, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి మాదిరి ప్రశ్నపత్రాలు
# విద్యార్థులకు ఎంతో ఉపయోగం

రేపల్లె డిసెంబర్ 17 జనం రిపోర్టర్: యుటిఎఫ్ చే ముద్రించబడిన పదవ తరగతి మాదిరి ప్రశ్నాపత్రాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి ఆర్ శోభ చందు మంగళవారం నాడు అన్నారు.దాతలు శిఖినం శ్రీనివాసరావు, ఎండి ఖాదర్, బి ప్రసాదు సహకారంతో అందించిన మోడల్ టెస్ట్ పేపర్ పుస్తకాలు నిజాంపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్లోని 100 మంది విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్ మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ఈ ప్రశ్నాపత్రాల రూపొందించడం జరిగిందని ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని మంచి మార్కులు సాధించాలని కోరారు. తొలుత ఈ ప్రశ్నాపత్రాలను యుటిఎఫ్ నిజాంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జే వినయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి ఆర్ శోభా చంద్, నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ మరియు ఉపాధ్యాయులు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య నిజాంపట్నం మండల శాఖ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నిజాంపట్నం మండల అధ్యక్షులు ఎర్రగళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎండి హుస్సేన్, గౌరవాధ్యక్షులు సిహెచ్ గణేష్ రావు, కోశాధికారి కుమార్, జిల్లా కౌన్సిలర్స్ డి హరిబాబు, రాజేష్, రామకృష్ణ సిపిఎస్ కన్వీనర్ బివి రమణ తదితరులు పాల్గొన్నారు

# నేడు ధనుర్మాసం సందర్భంగా 3 వ పాశురము

రేపల్లె డిసెంబర్ 17 జనం రిపోర్టర్ : ధనుర్మాసం సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మీ గోద సామెత శ్రీ వేంటేశ్వరస్వామి దేవాలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అర్చక స్వాములు చక్రి తెలియ జేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల18 వతేధి బుధవారం 3 వ పాశు రము



**ఒ్గ యులగళన్ద ఉత్తమన్ పేర్ పాడి**
**న్గాళ్ నంబావైక్కు చ్చాత్తినీరాడినాల్**
**తీ్గన్టి నాడెల్లామ్ త్గిళ్ ముమ్మారిపెయ్దు**
**ఓ్గ పెర్జున్నెల్ ఊడు కయ లుగళ**
**పూ్గవళై ప్పోదిల్ పొఱివండు కణ్ పడుప్ప**
**త్గేదే పుక్కిరున్ద శీర్త్తములై పత్తి**
**వ్గా క్కుడమ్ నిక్కుమ్ వళ్ళల్ పెరుమ్పశుక్కల్**

న్గీద శెల్వమ్ ని న్దేలో రెమ్బావాయ్ చెప్పి ఆశ్లోకం భావము వివరిస్తూ ఈ వ్రతానికి ప్రధాన ఫలము శ్రీ కృష్ణ సంశ్లేషమే! ఐనా దీనిని చేయటానికి అనుమతించిన వారికి కూడా ఫలితం కలుగుతుంది. బలిచక్రవర్తి నుండి మూడడుగుల దానాన్ని పొందిన శ్రీకృష్ణ పరమాత్మ అత్యంతానందాన్ని పొంది ఆకాశమంత ఎత్తుకెదిగి మూడు లోకాలను కొలిచాడు. ఆ పరమానంద మూర్తి దివ్యచరణాలను, అతని దివ్య నామాలను పాడి, యీ దివ్య ధనుర్మాస వ్రతాన్ని చేసే నిమిత్తం మార్గళిస్నానాన్నాచరిస్తే – దుర్భిక్షమసలు కలుగనే కల్గదు. నెలకు మూడు వర్షాలు కురుస్తాయి. పంటలన్నీ త్రివిక్రముని వలె ఆకాశమంత ఎత్తుకెదిగి ఫలిస్తాయి. పంటచేల మధ్యనున్న నీటిలో పెరిగిన చేపలు త్రుళ్లిపడుతూ ఆనంద సమృద్ధిని సూచిస్తాయి. ఆ నీటిలో విరిసిన కలువలను చేరిన భ్రమరాలు అందలి మకరందాన్ని గ్రోలి మత్తుగా నిద్రిస్తాయి. ఇవన్నీ సమృద్ధికి సంకేతాలే! ఇక పాలు పిదుక గోవుల పొదుగలను తాకగానే – కలశాలు నిండునట్లు క్షీరధారలు అవిరళంగా నిరంతరంగా కురుస్తాయి. ఇలా తరగని మహదైశ్వర్యంతో లోకమంతా నిండిపోతుంది. కావున వ్రతాన్ని చేద్దాం రమ్మని సఖులందరినీ పిలుస్తోంది గోదా అని తెలియజేశారు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకు ని పూజాకార్యక్రామాలలో పాల్గొన్నారు.

# కాంటాక్ట్ కార్మికులకు జి.ఓ నంబర్ 22 అమలు చేయాలని
## అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



**రామగుండం/డిసెంబర్ 17(జనం రిపోర్టర్):** సింగరేణి ,ఎన్టీపీసీ , కెశోరం, కాంట్రాక్టు కార్మికుల పై అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్. తెలంగాణ అసెంబ్లీ ప్రభుత్వం శీతాకాల సమావేశాలు నిర్వహించడం జరుగుతున్న తరుణంలో రామగుండం ఎమ్మెల్యే సభకు హాజరై, తను ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంత సమస్యల గురించి ప్రసంగించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నేను ప్రాతినిధ్యం వహిస్తున్న రామగుండం కార్మిక ప్రాంతం ఇక్కడ సింగరేణి, ఎన్టీపీసీ, కెశోరం సంస్థలలో సుమారుగా 25వేల మంది కార్మికుల విధులు నిర్వహిస్తున్నారు. వారు చేస్తున్న పనికి సరైన వేతనాలు అందడం లేదు అని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, జి.ఓ. నంబర్ 22 ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ప్రభుత్వానికి మా కార్మికుల పక్షాన ధన్యవాదాలు జి.ఓ. 22 ను త్వరితగతిన అమలు చేసి నా ప్రాంత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరడం జరిగింది. దీనితో పాటుగా మున్సిపల్ కార్మికులకు సంబంధించిన వేతనాల గురించి త్వరగా నిర్ణయం తీసుకోని రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి 50 డివిజన్లలో ఉన్న కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయి అని ఎమ్మెల్యే వివరించారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించకపోగా కనీస ప్రస్తావన కుడా రాలేదు. గత పది సంవత్సరాల నుండి కాంటాక్ట్ కార్మికుల ఆశలు అడియాశలు అయిపోయాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా కాంటాక్ట్ కార్మికుల జీవితాలు బాగుపడతాయని కార్మికులు ఎదురుచూస్తున్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు

పొన్నూరు డిసెంబర్ 17. జనం రిపోర్టర్: రైతు సాధికార సంస్థ ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, మరియు జీవనోపాధి మెరుగుదలకు కృషి చేయడమే లక్ష్యమని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ అడ్వైజర్, మాజీ ఐఏఎస్ టీ.విజయ్ కుమార్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్, అపారి ( ఆసియా%-%పసిఫిక్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్స్) మరియు యూరోపియన్ ప్లాంట్ హెల్త్ రీసెర్చ్ అండ్ కోఆర్డినేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో “ ప్లాంట్ హెల్త్ ఇన్ ఆసియా : రీసెర్చ్ ప్రయారిటీస్ అండ్ పార్ట్నర్‌షిప్స్” అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్నేషనల్ సదస్సును మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ అడ్వైజర్, మాజీ ఐఏఎస్ టీ.విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఆర్థిక, సాంకేతిక సహాయం, ఉచిత సలహాలు, మార్గదర్శకాలు అందిస్తామన్నారు. వీటితో పాటు సేంద్రియ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తామన్నారు. రసాయన యుక్త వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ విధానాలను ప్రోత్సహించడం, సేంద్రియ ఎరువులు, విత్తనాలు, పద్ధతులపై అవగాహన కూడా కల్పిస్తామన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కోసం సబ్సిడీలు అందించడం, పంటల బీమా పథకాలను అమలు చేయడం, పంటల డైవర్సిఫికేషన్, రైతులను వివిధరకాల పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించడం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామన్నారు. మట్టిని, నీటిని, ప్రకృతి వనరులను సంరక్షించే విధానాలను అమలు చేయడం, హానికరమైన పద్ధతులను తగ్గించి, పర్యావరణ హితమైన పద్ధతులకు ప్రోత్సాహిస్తామన్నారు. అంతేకాకుండా రైతులకు కొత్త వ్యవసాయ పద్ధతులపై శిక్షణలు అందించడం, మౌలిక వసతులు, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించడం, రైతు స్వాభిమానాన్ని పెంపొందించడం తమ లక్ష్యమన్నారు. రైతుల జీవనోపాధిని మెరుగుపరచడం ద్వారా గ్రామీణాభివృద్ధి సాధించడం తమ లక్ష్యాలలో భాగమన్నారు. రైతు బంధు, రైతు భరోసా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని పునరుజ్జీవింపజేయడంతో పాటు రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర










పోషిస్తుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంకాక్‌లోని అపారి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తి నుంచి వినియోగం వరకు వ్యవసాయ%-%ఆహార వ్యవస్థలో ఆధునిక పద్ధతులను అనుసరించడం అవసరమన్నారు. వృక్షాల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఫీల్డ్ సెన్సార్లు, డ్రోన్లు, డిజిటల్ పద్ధతుల ఉపయోగం ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఈ టెక్నాలజీలు వ్యవసాయ ప్రదేశాలలో తక్షణమే వ్యాధులను గుర్తించి, వాటిని నివారించేందుకు సహకరిస్తాయని వెల్లడించారు. స్మార్ట్ ఫోన్లు, డేటా అనలిటిక్స్ ఆధారంగా పురుగుల దాడిని ముందుగానే అంచనా వేసి, సమయానుకూలంగా చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందన్నారు. రసాయన వినియోగాన్ని తగ్గించేందుకు, ప్రకృతి ఆధారిత పరిష్కారాలను ప్రోత్సహించే ప్రణాళికలు తీసుకోవడం ద్వారా వృక్ష ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మట్టి ఆరోగ్యానికీ అనుకూలంగా ఉంటాయన్నారు. డిజిటల్ వ్యవసాయం, ఏఐ, ఐవోటీ వంటి టెక్నాలజీల సహాయంతో వ్యవసాయ దిగుబడులను మెరుగుపరచడమే కాకుండా, వృక్షాలకు అనుకూలమైన ఆహారపదార్థాల ఉత్పత్తికి కూడా తోడ్పడతాయన్నారు. సేంద్రియ, ఇన్నోవేటివ్ పద్ధతులు వృక్ష ఆరోగ్యంతో పాటు ప్రకృతి ఆరోగ్యాన్ని కూడా పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన యూరోపియన్ ఫైటోశానిటరీ రీసెర్చ్ కోఆర్డినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బల్డిస్సెర జీవాని మాట్లాడుతూ యూరోపియన్ ఫైటోశానిటరీ రీసెర్చ్ ద్వారా పరిశోధన ప్రాజెక్టులను సమన్వయం చేయడంతో పాటు వృక్ష ఆరోగ్యం సంబంధిత పరిశోధన ప్రాజెక్టులలో వివిధ దేశాల పరిశోధకులను కలిసి పని చేయడానికి సహాయపడుతుందన్నారు. వృక్ష ఆరోగ్య విధానాలకు మద్దతు ఇవ్వడం, వృక్ష ఆరోగ్యంపై యూరోపియన్ విధానాలను మెరుగుపరచడంలో ఈ సంస్థ పరిశోధన చేస్తూ, శాస్త్రీయ ఆధారాలను అందిస్తుందన్నారు. మా సంస్థ వ్యవసాయం, అడవులపై ముప్పు కలిగించే వృక్ష పశు వ్యాధులు, పెచ్చులను గుర్తించడం, పర్యవేక్షించడం, నిర్వహించడం కోసం పని చేస్తుందన్నారు. యూరోపియన్ మరియు అంతర్జాతీయ పరిశోధకులు మరియు సంస్థల మధ్య సహకారాన్ని పెంచడంలో సహాయపడుతుందన్నారు. తద్వారా ప్రపంచవ్యాప్తంగా వృక్ష ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి సహాయం చేస్తామన్నారు. వ్యవసాయ ఉత్పత్తి మరియు పర్యావరణ సుస్థిరతను మెరుగుపరచడానికి వృక్ష వ్యాధులు, పెచ్చులను సమర్థవంతంగా నిరోధించడం, నిర్వహించడం ద్వారా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం అంతర్జాతీయ సదస్సులో భాగంగా అగ్రి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్స్ అండ్ పబ్లిక్ ప్రై వేట్ ఫార్మర్ పార్టనర్‌షిప్ ఫర్ ప్లాంట్ హెల్త్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఐవోటీ ఫర్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, ప్లాంట్ హెల్త్ అడ్వొకసీ ఇన్ ఆసియా, చేంజింగ్ పెస్ట్ సినారియో, ఎపిడిమాలజీ, ఫోర్‌కాస్టింగ్ అండ్ మోనిటరింగ్ ఇన్ రిలేషన్ టు క్లైమేట్ చేంజ్ అనే అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో యూరోపియన్ ఫైటోశానిటరీ రీసెర్చ్ కోఆర్డినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బల్డిస్సెర జీవాని, హైదరాబాద్‌లోని ఐకార్%-%ఐఐవోఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కే.ఎస్.వరప్రసాద్, అపారి టెక్నికల్ కోఆర్డినేటర్ డాక్టర్ పాల్ డబ్ల్యూజే టేలర్, సౌత్ ఆసియా కాబి ఇంటర్నేషనల్ రీజనల్ డైరక్టర్ డాక్టర్ వినోద్ పండిట్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాలను వినియోగించుకోవాలి



ఉన్నారు డిసెంబర్ 17. జనం రిపోర్టర్: పొన్నూరు మండలంలో కొండమోది, వడ్డీముక్కల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామకోటేశ్వరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ధాన్యం కొనుగోలు కేంద్రం యొక్క ప్రయోజనాన్ని అర్థం చేసుకొని రైతులు సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. రబీ కాలంలో వేసుకోబోయే పంటలకు జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర లకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులు పంట బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. సంబంధిత వివరాలకు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రియాంక, వర్ష హాజరయ్యారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ప్రస్తావనపై
# జేఏసీ కాంగ్రెస్ నాయకులు హర్షం
### ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆత్మకూర్ జేఏసీ ,కాంగ్రెస్ నాయకులు



**/డిసెంబర్ 17(జనం రిపోర్టర్):** ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించినందుకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఆత్మకూరు జేఏసీ, పట్టణ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం జేఏసీ కాంగ్రెస్ నాయకులు వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ జేఏసీ తరపున కృతజ్ఞతలు ఎమ్మెల్యే వాసవి శ్రీహరికి తెలిపారు. కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోని అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు పరమేష్ యాదవ్ రహమతుల్లా నల్లగొండ శ్రీనివాసులు ఆత్మకూర్ జేఏసీ నాయకులు రవికాంత్, సత్యం, యాదగిరి శెట్టి, కే ఆనంద్, కాజా పాషా, గడ్డం శీను, రజనీకాంత్, ఉబేద్ వెంకటేష్ పాల్గొన్నారు.






# నేడు సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు.

పొన్నూరు డిసెంబర్ 17. జనం రిపోర్టర్: రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి మరియు శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు జరుగునని ఆలయ కార్య నిర్వహణ అధికారి జీవి అమర్నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో బాపట్ల దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పాల్గొంటారని ఆయన తెలిపారు.

# పాలకొల్లు వేంకటేశ్వరరెడ్డికి నివాళులులర్పించిన దద్దాల



(కనిగిరి డిసెంబర్ 17 జనంరి పోర్టర్ ): సియస్ పురం పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు పాలకొల్లు వేంకటేశ్వరరెడ్డి అకాల మరణం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం ఉదయం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యంగా ఉండాలన్నారు.. ఈసందర్భంగా ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, మండల నాయకులు బైరెడ్డి జయరెడ్డి, మాజీ ఎంపీటీసీ మితికాల గురవయ్య, వాసు, రమేష్,పెద్దన్న,బోయిన కొండయ్య, దేవరాజు,చోడ రాజశేఖర్ రెడ్డి,కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, కత్తులపల్లి రమణారెడ్డి, రంగారెడ్డి, చలమారెడ్డి, వెలిగండ్ల మండలం నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, హనుమంతునిపాడు మండలం నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల కష్టాలు తీర్చండి




జనం న్యూస్, నార్పల: మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శి సాకే. గంగాధర ఆధ్వర్యంలో ఎంపీడీవో గంగావతికి వినతి పత్రం అందించారు. మండల కేంద్రంలో తపాలా కార్యాలయంలో మాత్రమే ఆధార్ సేవలు లభిస్తున్నాయని, తపాలా సిబ్బంది టోకెన్ పద్ధతిలో సేవలు అందిస్తున్నారని వివరించారు. మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో గంగాధర, చేపల రామాంజి, పెద్ద పెద్దయ్య, రమేష్, సుధాకర, నారాయణప్ప, పెద్దన్న, సూరి పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గం కి అభివృద్ధి చేసి
# చూపియడమే ఎమ్మెల్యే లక్ష్యం....
### ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్....



**రామగుండం/డిసెంబర్ 17(జనం రిపోర్టర్):** గోదావరిఖని 41వ. డివిజన్ లో మనాలి రాజ్ ఠాకూర్ ప్రజలతో మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా స్థానిక జరుగుతు తతన్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సహకరించాలని స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఏలాంటి సమస్య ఉన్న స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ దృష్టికి, స్థానిక నాయకుల దృష్టికి తీసుకురావాలని ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరుతున్న అనే విషయం తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా గత ప్రభుత్వం రామగుండం నియోజకవర్గం బొందల గడ్డగా మార్చడం జరిగింది. కానీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం ఇలాంటి సమస్య ఉన్న స్థానిక నాయకులకు స్థానిక శాసనసభ్యులు తీసుకురావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం



పొన్నూరు డిసెంబర్ 17. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు ఆర్టీసీ డిపో లో నేడు బుధవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ అజిత కుమారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఆర్టీసీ డిపో అభివృద్ధి, వివిధ సర్వీసుల సమస్యలు ప్రజలు ఇచ్చే సూచనలు- సలహాలను కార్యక్రమంలో ప్రజలు విన్నవించుకోవచ్చని ఆమె తెలిపారు. పొన్నూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అబాకాస్ - మెంటల్ క్యాలిక్యులేషన్ పోటీలలో
# పొన్నూరు బాలుడు ప్రతిభ




పొన్నూరు డిసెంబర్ 17. జనం రిపోర్టర్: ఢిల్లీ యూనివర్సిటీ లో యు వి ఎం ఏ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో 85 దేశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా పొన్నూరు పట్టణంలోని తెలగ పాలెనికి చెందిన బాలుడు భాస్కర వెంకటేశ్వర్ కు ఎ2 కేటగిరి లో మూడవ బహుమతి సాధించాడని నిర్వాహకులు అనుషా మంగళవారం మీడియాకు తెలిపారు. బహుమతి సాధించిన బాలుడుని పలువురు అభినందనలు తెలిపారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 18 - డిసెంబర్ - 2024

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



రేపల్లె డిసెంబర్ 17 జనం రిపోర్టర్: భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని సిగు పాలెం నల్లుపాలెం పంచాయతీలలో పంచాయితీ కార్యాలయంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని కొనియాడారు. ప్రతి రైతు తన భూమిని సొంత కొడుకుతో సమానముగా చూసుకుంటారనే ఉద్దేశ్యముతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాలు పరిష్కరించడమ ఆశయంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయటం అభినందనీయమన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూచనలు సలహాల మేరకు పంచాయతీకి సంబంధించిన భూ సమస్యలను సత్వరం పరిష్కరించి, ప్రజలకు అండగా నిలబడతామని వాగ్దానం చేశారు. కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శివశంకర్ అర్ ఐ రాంబాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల పై దాడులను కండిచడి




రేపల్లె /డిసెంబర్ 17(జనం రిపోర్టర్): ఉద్యమాలు సమాజాన్ని అభ్యున్నత స్థితికి తీసుకు వచ్చేందుకు కృషి చేసే అత్యంత ఆవశ్యకమైనది గురుస్థానం. కానీ ఈ మధ్యకాలంలో ఉపాధ్యాయులపై భౌతిక దూదాడులు జరగడం ఉపాధ్యాయుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయడమే అవుతుంది. విద్య,బోధన,వ్యవహార శైలి పరంగా ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి శాఖా పరమైన చర్యలను కోరాలి. ఉపాధ్యాయులపై భౌతిక దాడులను రేపల్లె ఫ్యాప్టో ఖండిస్తుందని కన్వీనర్ పి.డి సోషలిజం అన్నారు.సమావేశంలో యం వి బి సుబ్రహ్మణ్యం , బుర్రా వేణు మాధవ్,యం అంకయ్య , జొన్నలగడ్డ సుబ్బారావు రేపల్లె పాత తాలూకా పరిధిలోని 100మంది ఉపాధ్యాయులు పట్టణంలో ప్రదర్శన చేసి అనంతరం తహశీల్దార్ గారికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు...

## జాతీయ పోటీలకు ఎంపికైన ఏకత్వ విద్యార్థులు




జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, డిసెంబర్ 17 : వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా పాఠశాల విద్యార్థులు ఐదవ రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలోని ఓడి చెరువు మండలంలోని విజ్ఞాన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జంప్రో పోటీలలో ఏకత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి కిలారు ధరణి శ్రీ, కొండూరు సన్నీ ఎండోరెంట్స్ విభాగంలో కాంశ్య, అంకెం పూజిత, శీలం నయన శ్రీ, ఉప్పులూరి రామ్ తేజ్ ఫ్రీ స్టైల్ విభాగంలో కాంశ్య పతకం సాధించినట్లు తెలిపారు. వీరు జనవరి నెలలో రాజస్థాన్ జంప్ రోప్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకి ప్రాతినిత్యం వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ మనోజ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులలో చదువులతో పాటుగా క్రీడలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ఇటువంటి కార్యక్రమాలను మున్ముందు మరిన్ని చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు ఉత్తమ శిక్షణనిస్తూ విజేతగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్ గోగులమూడిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ గుత్తా సురేష్, ఉపాధ్యాయులు కిలారు పూజిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం




ఎటపాక డిసెంబర్ 17జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం, గోమ్ము కొత్తగూడెం గ్రామంలో కారం వెంకటేష్ అనారోగ్య కారణాల మరణించారు వారిది చాలా నిరుపేద కుటుంబమని ఈ విషయాన్ని తెలుసుకున్న జమాల్ ఖాన్. మరణించిన కుటుంబానికి 5000 . రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుట్టి రమేష్ బాబు కణితి మధు పాయం దేవి. గుత్త వెంకన్న పండ రమాదేవి. తోటకూర రామారావు. పగళ్ల రాము ఉయిక రాముఅనిల్ జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## కామ్రేడ్ జగ్గర్ సుబ్బారావు కి విప్లవ జోహార్లు!

రేపల్లె డిసెంబర్ 17 జనం రిపోర్టర్: భారత విప్లవోద్యమ రథసారధులలో ఒకరైన కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి విప్లవ రాజకీయాల మార్గంలో కడదాకా కొనసాగిన ఆదర్శ కమ్యూనిస్టు జగ్గారపు సుబ్బారావు నేటి తరానికి ఆదర్శమని చేనేత కార్మిక సంఘం సీనియర్ సభ్యులు సుబ్బారావు జీవిత భాగస్వామి,జగ్గారపు కృష్ణకుమారి అన్నారు కామ్రేడ్ సుబ్బారావు రెండో వర్ధంతి రేపల్లె (మండలం) పేటేరు గ్రామంలో మంగళవారం జరిగింది కామ్రేడ్ సుబ్బారావుచిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది,సందర్భంగా కుటుంబ సభ్యులు సిపిఐ (ఎంఎల్) పార్టీ . చేనేత కార్మిక సంఘంనాయకులు ,మర్రివాడ వెంకట్రావు ,కౌతార్పు సీతారామయ్య , సుబ్బారావు కుమారుడు జగ్గారపు కోటేశ్వరరావు కోడలు కౌతారపు. పార్వతి-పి ఓ డబ్ల్యు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు సుబ్బారావు పెద్ద కుమార్తె జె. కల్పన, చిన్న కుమార్తె జే.జేన్ని , మనవడు జగ్గారపు విజయ్, ఏ. లీల చిన్న మనవడు జగ్గారపు రవిబాబు అఖిల భారత రైతు కూలీ సంఘం(%ఖుఆఏఎం%) రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ తదితరులు నివాళులర్పించారు-ఈ సందర్భంగా పెద్ద కుమార్తె జై కల్పనా మాట్లాడుతూ శ్రమజీవుల సమస్యల పరిష్కారంలో భాగంగా గూడు లేని నిరుపేదలను సమీకరించి నివేషణ స్థలాలు మంగళగిరి పేదలకి కల్పించిన నాయకుడు సుబ్బారావు అని అన్నారు, కుమారుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ 1990లో సంభవించిన పెను తుఫాను వలన మగ్గం గుంటల్లోకి నీళ్లు రావడం చేనేత పని సాగకపోవడం నిరుపేదల గృహాలు కోల్పోవడం జరిగింది ఈ సమయంలో తుఫాను బాధితులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని మంగళగిరిలో జరిగిన రాస్తారోకోకి నాయకత్వం వహించిన కామ్రేడ్ సుబ్బారావుని అరెస్టు చేసి రాజమండ్రి జైల్లో పెట్టి హింసించిన చరిత్ర ప్రభుత్వాన్నిదని అలాంటి సమయంలో కూడా పేదల పక్షాన నిలబడిన నాయకుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ సుబ్బారావు అని అన్నారు నాకు ఏడు సంవత్సరాల వయసు సమయంలోనే అమ్మా,నాన్నలని రేపల్లె జైల్లో బంధించారని కేవలం చేనేత కార్మికుల సమస్యను పరిష్కరించమని కోరినందుకేనని అన్నారు- జోహార్ కామ్రేడ్ సుబ్బారావు అర్పించారు.

# సింగరేణి లో మారుపేర్ల బాధితులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండించండి....

### మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు స్వంత పేరు తో ఉద్యోగాలు ఇవ్వాలి..

### డి.హెచ్.పి.ఎస్. జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ డిమాండ్....



**రామగుండం/డిసెంబర్ 17(జనం రిపోర్టర్):** సింగరేణి లో మారుపేర్ల బాధితులకు న్యాయం చేయాలని, మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు స్వంత పేరు తో ప్రత్యేక కేసుగా పరిగణనలోకి తీసుకుని ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్లోని సింగరేణి భవన్ కు సింగరేణి సి అండ్ ఎం.డి ని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతున్న మారుపేరు బాధితులను సోమవారం రాత్రి గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి, పోలీసు స్టేషన్ లో ఉంచడాన్ని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి లో గత నలభై ఏళ్ళ క్రితం బొగ్గు గనుల్లో ప్రతి రోజు గని ప్రమాదాలు జరిగి ఎంతో మంది కార్మికులు తమ ప్రాణాలను కోల్పోతున్న తరుణం లో ఎంప్లాయిమెంట్ కాల్స్ ద్వారా అసలు వ్యక్తులు బాయిపని చేసేందుకు భయపడితే వారి పేరు పై ఇతరులు ముందుకు వచ్చి ప్రాణాలను లెక్కచేయకుండా అసలు వ్యక్తుల యొక్క ఎంప్లాయిమెంట్ కాల్స్ ద్వారా ఉద్యోగాలు పొందారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన వీరంతా సింగరేణి లో ముప్పై నుంచి నలభై ఏళ్ళ పాటు తమ ప్రాణాలను లెక్కచేయకుండా, మారుపేర్ల పై సింగరేణి అభివృద్ధి కోసం పాటుపడ్డారని ఆయన పేర్కొన్నారు. మారుపేరు కల్గిన కార్మికులు తమ ఆరోగ్యాలు బాగా లేనందున వారు మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకుంటే మెడికల్ ఇన్వాలిడేషన్ ఐనారని, కొంత మంది మరణించారని ఆయన పేర్కొన్నారు. అటువంటి వారికి వారి పిల్లలకు కారుణ్యం కింద ఉద్యోగాలు ఇవ్వాల్సిన యాజమాన్యం వారికి న్యాయం చేయకుండా రిటైర్డ్ ఉద్యోగులను దొంగలు గా చూడడం, విజిలెన్స్ పేరుతో వారి పిల్లలను అనేక ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మారుపేరు కల్గిన కార్మికుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నిర్లక్ష్యం చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇట్టి సమస్యను అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న సింగరేణి కార్మికులు బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెసు పార్టీ కి అధిక మెజార్టీ తో ఎమ్మెల్యే స్థానాల్లో గెలిపించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇంత వరకు సింగరేణి లో మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ ల సమస్యను పరిష్కరించడం లో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కోల్ బెల్ట్ శాసన సభ్యులు స్పందించి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి సింగరేణి లో మారు పేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ లకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్ తో కలిసి ఆందోళన కార్యక్రమాలతో పాటు కోల్ బెల్ట్ ఎమ్మెల్యే ల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

### రెవెన్యూ సదస్సులో ధరఖాస్తు లు స్వీకరిస్తున్న తహసీల్దార్ రాజ్ కిషోర్



మొగల్తూరు,డిసెంబరు17. జనం రిపోర్టర్: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ కోరారు. మంగళవారం పేరుపాలెం నార్త్, సౌత్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన మాట్లాడారు. భూములకు సంబందించి ఏమైనా సమస్యలుంతే తమకు లిఖిత పూర్వకంగా అందచేస్తే వాటిని పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పేరుపాలెం నార్లో 54 మంది రైతులు హజరు కాగా 16 ఫిర్యాదులు, పేరు పాలెం సౌత్లో 60 మంది రైతులు హజరుకాగా 22 ఫిర్యాదులు అందాయన్నారు. భూమికి సంబందిచం పేరు తప్పుగా ఉన్నాయని పేరుమార్పు చేయాలని సర్వే చేసి న్యాయం చేయాలని, స్మశాన వాటికకు స్థలం కేటాయించా లని, పాస్ పుస్తకాలు అందించమని తదితర ఫిర్యాదులు రైతుల నుండి అందినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు పేరుపాలెం వెంకన్న, తిరుమాని విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదంలో శాశ్వత కట్టడం..



పొన్నూరు డిసెంబర్ 17. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో పొన్నూరు-నిడుబ్రోలు గ్రామాలను కలుపుతూ ఆనాటి ప్రభుత్వం శాశ్వత కట్టడమైన ఓవర్ బ్రిడ్జిని నిర్మించింది. ఓవర్ బ్రిడ్జి పై వేలాది మంది ప్రతిరోజు రాకపోకలు సాగిస్తుంటారు. ఇటీవల కాలంలో బ్రిడ్జి చివరి అంచులు బాగాన మర్రి చెట్లు మొలిచి బ్రిడ్జి పగుళ్లు ఇస్తుంది. ప్రతిరోజు ఈ బ్రిడ్జిపై



జిల్లా స్థాయి అధికారులు రాకపోకలు సాగిస్తున్న వీటి వీటిని తొలగించాలని అధికారులకు ఆలోచన రాకపోవటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జికి ఇరువైపులా మర్రి చెట్లు పెరిగి శాశ్వత కట్టడం కూలిపోయే ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. మర్రి చెట్లు పెరగటం వలన బ్రిడ్జి లోపలికి చెట్ల వేరులు వెళ్లి లోపల ఉన్న ఇసుక బయటకు వస్తుందని ఇసుకను ప్రతిరోజు తీసివేయాల్సి వస్తుందని మున్సిపల్ కార్మికులు మీడియాకు తెలిపారు. శాశ్వత కట్టడంపై చెట్లు తొలగించాల్సిన మున్సిపల్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఓవర్ బ్రిడ్జి కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది.

## సామాజిక న్యాయమే అరుణోదయ లక్ష్యం

### తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క

### అరుణోదయ సాంస్కృతిక వేదికలన్నీ ఏకమవాల్సిన అవసరం ఉంది- దరువు అంజన్న



కుతుబుల్లాపూర్, 17డిసెంబర్(జనం న్యూస్ ప్రతినిధి): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సామాజిక న్యాయమే లక్ష్యంగా సాంస్కృతిక ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క అన్నారు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా రెండు రోజుల నుండి జరిగిన 50 వసంతాల అరుణోదయ సభలు విజయవంతంగా ముగిశాయి, ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ సామాజిక న్యాయమే లక్ష్యంగా మరో 50 సంవత్సరాల పాటు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉద్యమ కార్యచరణ ఉంటుందని అన్నారు. ఆటపాటలతో కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకెళ్తామని ఆదివాసీలు అడవులు సహజ వనరులు దేశ సంపద ప్రజలకు దక్కకుండా బహుళ జాతి సంస్థలు కొల్లగొడుతున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత కవి గాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ అరుణోదయ సంస్థలన్నీ ఎవరికి వారే విడివిడిగా ఉద్యమాలు చేస్తున్నాయని ఇప్పటికైనా అరుణోదయ సంస్థలన్నీ ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఉందని, అప్పుడే శత్రువుతో బలంగా పోరాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అరుణోదయ సంస్కృతి సమాఖ్య ప్రజా కలలు సంస్కృతిని నిర్మించడంలో ముందంజలో ఉందని అన్నారు, తెలంగాణ ఉద్యమంలో అరుణోదయ ముందు భాగంలో






నిలిచిందని బహుజన బతుకమ్మ పేరున విమలక్క పల్లె పల్లె తిరిగి ప్రజా సంస్కృతిని బతుకమ్మ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారని, మరో ఉద్యమాన్ని నిర్మించారని తెలియజేశారు, "బతుకమ్మ అంటే కేవలం ఒక పండుగనే కాదని అది ఒక ఉద్యమమని" అది దళిత బహుజన ఉద్యమం అని అరుణోదయ ఎప్పుడు అంటుందని ఆయన గుర్తు చేశారు, మనల మనకు తేడాలు వస్తే సర్దుకోవాలి, ఆ గండు చీమలు చూసి మనం నేర్చుకోవాలి, ఏ ఫలం కోరి రణం చేసే వాళ్ళం కాదురా, మనం గుండెజారిపోతే ప్రజలకు అండ ఎవడురా, అనే పాట సబికుల్ని ఆలోచింపజేసింది.

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షురాలుగా : విమలక్క, తెలంగాణ అధ్యక్షులుగా :ఏపూరి మల్లూర్, ప్రధాన కార్యదర్శిగా : రమేష్ పోతుల, ఉపాధ్యక్షులుగా : అనిత కుమారి ప్రభాకర్, సురేష్, సహాయ కార్యదర్శులుగా: రాకేష్, నూతన్ కోశాధికారిగా : భాస్కర్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా చిన్నన్న,రామన్న, పాల్, తుడుం స్వామి, కుర్తి లింగన్న, గంగారత్నం, మహమ్మద్ ఆఫీజ్ లను ఎన్నుకొన్నారు.

### ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ

## పని తీరు మెరుగుపర్చుకోవాలి.....

### అంగన్వాడి టీచర్ల సమన్వయంతో

### నిక్షయ శిబిర ప్రోగాం ను విజయవంతం చేయాలి...

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



**రామగుండం /డిసెంబర్ 17(జనం రిపోర్టర్):** ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మరింత మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో వైద్యారోగ్య శాఖ పనితీరు గత కొన్ని మాసాలుగా గణనీయంగా మెరుగైందని, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా మన పనితీరును ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న కంటి శస్త్ర చికిత్సలు, డెంటల్ సేవలు, ఆర్థోపెడిక్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు, సైకాలజీ సేవలు, దయాగ్నొస్టిక్ హబ్ మొదలగు అంశాలను ప్రజలు విస్తృతంగా వినియోగించేలా చూడాలని అన్నారు. క్షయ వ్యాధి నివారణ కోసం జిల్లాలో 100 రోజుల పాటు చేపట్టిన నిక్షయ శిబిర కార్యక్రమం అమలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వీలైనంత ఎక్కువ మంది క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి పరీక్షల నిర్వహించాలని, నిక్షయ శిబిర ప్రోగాం ను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో గర్భిణీ మహిళలకు అందుతున్న 102 వాహన సేవలు పక్కాగా ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ తక్కువగా నమోదయ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. డెలివరీలకు సంబంధించి ఎం సి హెచ్ పోర్టల్ లో వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, నవంబర్ 30 వరకు జరిగిన డెలివరీ ల వివరాలను డిసెంబర్ 31 లోగా అప్లోడ్ చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. మన ఆస్పత్రులకు వచ్చే రోగులతో మన సిబ్బంది ప్రవర్తన సరిగా ఉండే విధంగా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు సిబ్బందికి అవసరమైన శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రుల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. జిల్లాలో ఆసుపత్రుల విస్తరణ అభివృద్ధి కోసం చేపట్టిన వివిధ రకాల పనుల పురోగతి అంశాలను కలెక్టర్ రివ్యూ చేస్తూ సివిల్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల రిజర్వేషన్లు మార్పు..

## ఇక ఐదేళ్లకు ఒకసారి చేంజ్..!!

వికారాబాద్ జిల్లాప్రతినిధి డిసెంబర్ 17( జనం రిపోర్టర్ ): గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి. సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లు ప్రస్తుత ఎన్నికల్లో చేంజ్ కానున్నాయి. రిజర్వేషన్లు వరుసగా రెండు సార్లు కాకుండా ఒకే సారి ఉండే విధంగా పంచాయతీరాజ్చట్టం 2018లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారు సైతం గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో మూడు గంటల పాటు జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది.

### ప్రతి సారీ రిజర్వేషన్లు మార్పు

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఒక సారి రిజర్వేషన్ ఖరారు అది పదేండ్ల పాటు (రెండు టర్ములు) కొనసాగేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని ఒక టర్మ్కు కుదించింది. దీని ప్రకారం ప్రతి ఐదేండ్లకోసారి రిజర్వేషన్లు మారనున్నాయి. రిజర్వేషన్ను ఒక సారరే (ఒక టర్మ్) అమలు చేయాలని వినతులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు చట్టానికి ప్రతిపాదించిన సవరణలకు కేబినేట్ఆమోదం తెలిపింది. చట్ట సవరణతో గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్లకు సంబంధించిన అన్ని రిజర్వేషన్లు మారనున్నాయి.

### ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా పోటీ

ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి వరకు అనుమతి లేదు. దీంతో ముగ్గురు, అంత కన్నా ఎక్కువగా పిల్లలున్న వారు పోటీ చేసేందుకు అనర్హులుగా ఉండేవారు. అలాంటి వారికి సైతం ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని కొంత కాలంగా వినతులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చట్టానికి ప్రభుత్వం సవరణలు చేసింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చు.

### ప్రతి మండలానికీ కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు

ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండేలా ప్రభుత్వం చట్టానికి సవరణలు తీసుకొచ్చింది. ఈ నిర్ణయం ద్వారా తక్కువ జనాభా ఉన్న గ్రామీణ మండలాల్లోనూ కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండనున్నారు. ఎంపీపీ ఎన్నిక సమయంలో ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల్లో ఓటరు జాబితాలో ఓటరు చేరడానికి అర్హత తేదీని సైతం మార్చారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతి ఏడాదికి ఒకసారి అవకాశం కల్పించేది. కానీ తాజాగా ఏప్రిల్, జూలై, అక్టోబరు ఒకటో తేదీని (ఏడాదిలో మూడు సార్లు) అర్హత తేదీగా మార్చారు. కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా చట్టంలో మార్పులు చేశారు.

### సర్పంచ్లను తొలగించేందుకు కలెక్టర్లకు మరిన్ని పవర్స్

సర్పంచ్లు, ఉప సర్పంచ్లను తొలగించే విషయంలో కలెక్టర్లకు మరిన్ని అధికారాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. దీనితో పాటుగా అనర్హత వేటు వేసే విషయంలోనూ చట్ట సవరణ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చు, ఈవీఎంలు, బ్యాలెట్బాక్సుల వినియోగం విషయంలోనూ చట్ట సవరణకు ఆమోదం తెలిపారు. వీటితో పాటుగా అసెంబ్లీలో ఆమోదించనున్న పలు బిల్లులకూ కేబినెట్ ఆమోదం తెలపనున్నది. ఓఆర్ఆర్లోపలి 51 గ్రామ పంచాయతీలను దగ్గర్లోని మున్సిపాలిటిల్లో వీలినం చేయడం, హైడ్రా చట్టానికి సైతం కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## మూసి ప్రాజెక్టుకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు : కవిత



హైదరాబాద్, : ఎమ్మెల్సీ కవిత శాసనమండలి మీడియా పాయింట్ వద్ద కీలక కామెంట్స్ చేసారు. మూసి ప్రాజెక్టు పై మెం అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం దాటవేసే ధోరణి అవలభిస్తుంది. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వము ఆశ్రయించినట్లు నిర్ధిష్టమైన సమాచారం ఉంది మాకు అని ఆమె తెలిపారు. ఇక ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా ప్రభుత్వం చెప్పాలి అని ప్రశ్నించారు. అలాగే డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ప్రజలకు పునరావసం కల్పించిన తరువాత ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలి. మూసి సుందరికరణకు పేదల ఇల్లు పోతాయిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపేశారు. ఎస్టీపిలు ఏర్పాటు చేసి మంచి నీటితో మూసిలో పారించాలని భవించాము. అయితే మూసి ప్రాజెక్టుకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు అని పేర్కొన కవిత.. మూసి పరివాహక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుంది అని స్పష్టం చేసారు.

## మంత్రి శ్రీధర్ బాబు పై భూ కుంభకోణం ఆరోపణలు చేసిన పుట్ట మధు..!

హైదరాబాద్,:జయశంకర్ భూపాలపల్లి జిల్లా.. పలిమల మండలంలో భారీ భూ కుంభకోణం జరిగింది అంటూ తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తీవ్ర ఆరోపణలు చేసారు. మంత్రి తమ్ముడి కోసం 300 ఎకరాల భూకుంభకోణం చేశారని పుట్ట మధు పేర్కొన్నారు. 2008 ఏడాదిలో కమాలోద్ధిన్ అనే వ్యక్తి ద్వారా పలువురు కాంగ్రెస్ నాయకులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అయితే అప్పటి రైతులు ఎదురు తిరిగి.. ఇప్పటివరకు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మంత్రి ఎస్సీ, ఎస్టీల భూములను 200 ఎకరాలు దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించరన్న పుట్ట మధు.. అప్పట్లో రైతులకు పాసు బుక్కులు కూడా ఉన్నాయి. కానీ పలిమెలలో బ్యాక్ వాటర్ రావడంతో అవి పనికిరాకుండా పోయాయి. మంత్రి తమ్మని కోసం ఓ సిమెంట్ కంపెనీకి భూములను రిజిస్ట్రేషన్ చేశారు. జాగ్రత్తగా రిజిస్ట్రేషన్ ఎమ్మార్వో ఆఫీస్ లో కాకుండా దొంగ దారిలో దక్కన్ సిమెంట్ కి రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు పుట్ట మధుకర్.



## షిప్ సీజ్ అంటూ పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాలపై కలెక్టర్ కీలక వ్యాఖ్యలు..!





అమరావతి,: గత నెల 29న సీజ్ ద షిప్ అని అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆదేశాలపై కలెక్టర్ కీలక వ్యాఖ్యలు చేసారు. షిప్ సీజ్ చేయడం కుదరదని ఇన్ డైరెక్ట్ గా చెప్పాడు కాకినాడ కలెక్టర్. ముందు షిప్ లో ఉన్న రేషన్ బియ్యం కిందకి దింపి తర్వాత లోడ్ చేస్తామని చెప్పిన కలెక్టర్.. రేషన్ బియ్యం కిందకి ఆన్ లోడ్ చేసిన తరువాత షిప్ పై నిర్ణయం తీసుకుంటామని చెప్తున్నారు. అయితే స్టెల్లా ఎల్ పనామా షిప్ లో12 శాంపిల్స్ సేకరించాం. ముందు షిప్ లో 640 టన్నుల రేషన్ బియ్యం ఉన్నాయి అనుకుంటే పరీక్షలు చేసిన తర్వాత 1320 టన్నులు రేషన్ బియ్యం ఉన్నట్లు తేలింది. ఆ బియ్యం మొదట ఆన్ లోడ్ చేస్తాము. అసలు ఏ రైస్ మిల్లు నుంచి ఆ బియ్యం వచ్చాయో తేలాలి. ఆ లోడ్ సత్యం బాలాజీ అనే ఎక్సపర్టర్స్ కి చెందినది గా గుర్తించాం అని కాకినాడ కలెక్టర్ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నేతల నిరసనపై సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!



హైదరాబాద్,: బీఆర్ఎస్ నేతల నిరసనపై సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసారు. బీఆర్ఎస్ ఎంఎల్ఏ లకు బేడీలు వేసాడు తప్పా కేటీఆర్, హరీష్ బేడీలు వేసుకోలేదు. కేటీఆర్, హరీష్ దొరతనం మరోసారి బయటపడింది. నిరసనలో కూడా బీఆర్ఎస్ నేతల్లో సమానత్వం లేదు అని అన్నారు. అలాగే నిరసనల్లో కూడా తమ దురంకారాన్ని ప్రదర్శించారు. రైతులకు బేడీలు వేయడంపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదు అని తెలిపారు. ఇక టిఆర్ఎస్ హయాంలో రైతులకు కనీసం పదిసార్లు బేడీలు వేశారు. కనీసం అప్పుడు అధికారుల మీద చర్యలు లేవు. కానీ ఇప్పుడు రైతులకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి గారు సీరియస్ అయి చర్యలు కూడా తీసుకున్నారు. సభలో వాళ్ళు పెట్టిన రూల్స్ పై వాళ్ళే అభ్యంతరం చెప్పడం ఏంటి అని ప్రశ్నించిన ఆమె.. గతంలో వెల్ లోకి వస్తె సభ నుంచి సస్పెండ్ చేసేవారు. కానీ ఇప్పుడు వాళ్లు పెట్టిన నిబంధనలనే వాళ్లు కాలరాస్తున్నారు అని సీతక్క పేర్కొన్నారు.

# పగడాల స్థావరాల రక్షణకు పరిశోధనలు



హైదరాబాద్: శాస్త్రవేత్తలు ఆస్ట్రేలియా పగడాల రెమ్మలను గడ్డకట్టించి వాటి లార్వాను నిల్వచేసే ప్రక్రియను కనుగొనగలిగారు. వాతావరణ మార్పుల కారణంగా పగడాల స్థావరాలు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రక్రియ వాటి ఉనికిని రక్షించుకోడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. సముద్రపు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతుండడంతో సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు అస్థిరమౌతున్నాయి. అందువల్ల పగడాల దిబ్బలను ఎలా కాపాడుకోవాలో శాస్త్రవేత్తలకు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడేళ్లలో లా నినా తీవ్ర వాతావరణ ప్రభావంతో పగడాల స్థావరాలు నాలుగు సార్లు తమ రంగును ఉనికిని కోల్పోయాయి. గడ్డకట్టించే క్రయోజెనిక్ ప్రక్రియ వల్ల గడ్డ కట్టిన పగడాల రెమ్మలను నిల్వ చేసుకోవచ్చు. తిరిగి వాటిని ప్రవేశ పెట్టవచ్చు. కానీ ప్రస్తుత ప్రక్రియలో లేజర్స్ వంటి అత్యంత ఆధునిక శాస్త్ర సాంకేతికత చాలా అవసరం. అయితే శాస్త్రవేత్తలు క్రయోమెష్ విధానంలో చాలా తక్కువ వ్యయంతో పగడాల స్థావరాలను భద్రపర్చవచ్చుని చెబుతున్నారు.క్రయోమెష్ అంటే కృత్రిమంగా జాలిని తయారు చేయడం. ఈ మెష్ సాంకేతిక ప్రక్రియను యూనివర్శిటీ ఆఫ్ మిన్నెసోటా కు చెందిన కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. పగడాల రెమ్మలపై మొట్టమొదటిసారి పిహెచ్‌డి విద్యార్థి నికొలాస్ జుకోవిచ్ ప్రయోగించారు. ఈ సాంకేతిక విధానం మైనస్ 320.8 డిగ్రీల ఫారన్ హీట్‌లో పగడాల లార్వాను భద్రపరచవచ్చునని పరిశోధకులు వివరిస్తున్నారు. పగడాల స్థావరాల నుంచి సేకరించిన పగడపు పురుగుపై డిసెంబర్‌లో చేపట్టిన ప్రయోగాల్లో ఆస్ట్రేలియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెరైన్ సైన్సెస్ (ఎఐఎంఎస్ )లో క్రయోమెష్ ప్రక్రియ ద్వారా పగడాల లార్వాను భద్రపర్చ గలిగారు. ఇది సంక్షిప్త వార్షిక వ్యాప్తితో సమానంగా నిరూపించింది. జీవ వైవిధ్య పగడాల పురుగును సేకరించ గలిగితే భవిష్యత్తులో నిజంగా పగడాల స్థావరాలను, లార్వాలను తిరిగి సజీవంగా పునరుద్ధరించుకోగల సాధనాలను కలిగి ఉంటామని స్మిత్ సొనియన్ నేషనల్ జూ సీనియర్‌రీసెర్చి సైంటిస్టు మేరీ హెగెడోర్న్ పేర్కొన్నారు.ఈ సాంకేతికత భవిష్యత్తులో పగడాల స్థావరాల పునరుద్ధరణకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. క్రయోమెష్ ప్రక్రియను గతంతో హవాయిన్ పగడాల స్థావరాలపై ప్రయోగించారు. అయితే ఇందులో భారీ రకం పగడాల రెమ్మలపై ఈ ప్రయోగం ఫలించలేదు. అయితే ఆస్ట్రేలియా లోని "గ్రేట్ బారియర్ రీఫ్ కోరల్ " ( భారీ పగడాల రెమ్మలు) పై ప్రయోగాలు కొనసాగిస్తున్నారు. ఈ టెక్నాలజీ జలచర ప్రపంచానికి పునరుజ్జీవం కలిగిస్తుందని ఆశిస్తున్నారు.

# వివాదంలో ధన్‌ఖడ్



భారత 14వ ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్‌గా జగదీప్ ధన్‌ఖడ్ దేశ రాజకీయాల్లో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించారు. 2022 ఆగస్టు 11న పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆయన పాత్రపై అధికారపక్షం నుంచి అనేక ప్రశంసలు, విపక్షాల నుండి విమర్శలు రెండూ వ్యక్తమవుతున్నాయి. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, భారత రాజకీయం రంగంలో అగ్రశ్రేణి ఉపరాష్ట్రపతి పదవికి చేరుకున్న ఆయన జీవిత ప్రయాణం ప్రశంసనీయమైనది. అయితే రాజ్యసభ చైర్మన్‌గా ఆయన ప్రవర్తన, పనితీరు, ముఖ్యంగా పక్షపాత వైఖరి విమర్శకుల పట్ల చూపిన ప్రవర్తన సుదీర్ఘ చర్చలకు దారితీస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని కితానా గ్రామంలో 1951 మే 18న జన్మించిన జగదీప్ ధన్‌ఖడ్ సాధారణ రైతుకుటుంబంలో పుట్టి పెద్దయ్యారు. భౌతిక శాస్త్రంలోనూ, న్యాయశాస్త్రంలో విద్యాభ్యాసం పూర్తిచేసిన ఆయన తన న్యాయవాద వృత్తి ద్వారా ప్రసిద్ధి చెందారు. సుప్రీం కోర్టు సీనియర్ అడ్వకేట్‌గా ఆయన పేరు గడించారు. 1989లో జనతాదళ్ తరపున ఝన్‌ఝును నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అనంతరం భారతీయ జనతా పార్టీలో చేరి రాజకీయ జీవితం కొనసాగారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా సేవలందించిన సమయంలో ముఖ్యమంత్రి మమ తా బెనర్జీతో తలెత్తిన ఘర్షణలు ఆయనను బిజెపికి పక్షపాతగా వ్యవహరించారే గానీ, రాజ్యాంగం ప్రకారం నిష్పాక్షికంగా నడచుకోలేదు. ఖ-రాజ్యసభ చైర్మన్‌గా జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి తగినట్లు అన్ని పార్టీలను సమ దృష్టితో కలుపుకుపోతూ సమతుల్యతను ప్రదర్శించాలి. కానీ ఆయన ప్రవర్తన, పక్షపాత ధోరణి, వివాదాస్పద, ఘర్షణ వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. ధన్‌ఖడ్‌పై ప్రధాన విమర్శ రాజ్యసభలో ఆయన తీరు చిత్రవిచిత్రంగా ఉంది. ప్రభుత్వాన్ని విమర్శించే ప్రతిపక్ష సభ్యులను మాటిమాటికి అడ్డుకోవడం, వారి అభిప్రాయాలను పట్టించుకోకపోవడం, ప్రక్రియాపరమైన నియమాలను ఉపయోగించి చర్చలను మధ్యలోనే నిలిపివేయడం వంటి ఆరోపణలు చాలా ఉన్నాయి. ఇది రాజ్యసభ సమతుల్య స్వభావాన్ని దెబ్బతీస్తుందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. మహిళా సభ్యులను కూడా ఆయన మాటలతో న్యూనతపరచేవారు. జయాబచన్ సభలో ధన్‌ఖడ్ వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు. మహిళా పార్లమెంటు సభ్యుల పట్ల చులకన భావాన్ని చూపుతూ కామెంట్ చేయడాన్ని అధికార పక్ష మహిళలతో సహా, ప్రతిపక్ష మహిళా నేతలు తీవ్రంగా నొచ్చుకొని స్పందించారు. ఇలా విపక్ష నేతల పట్ల వ్యక్తిగతంగా, దురుసుగా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు చాలా సార్లు వివాదాస్పదం అయ్యాయి. చాలా మంది ఆయన మాటలకు బాధపడ్డారు. పదవికి తగిన హుందాతనాన్ని నిలబెట్టుకోలేకపోయారు అనే విమర్శలు విపక్షాల నుండి వచ్చాయి. ఆయన విమర్శలు అవమానకరంగా ఉంటాయి అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇది రాజ్యసభ గౌరవాన్ని తగ్గించడమే కాకుండా పార్లమెంటరీ వ్యవస్థకు తగదని అనేకులు విమర్శిస్తున్నారు. మానసికంగా అసహనంగా ఉంటారు. తరచూ ఆవేశపడిపోతూ ఉంటారు. ప్రతి విషయంలో ఆత్రుత కనిపిస్తుంది. నలుగురి దృష్టిలో పడాలనే వాంఛ బలంగా కనిపిస్తుంది. ధన్‌ఖడ్ వాదనలో తరచూ వివాదాస్పద ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ప్రతి విషయంలో తన వాదమే నెగ్గాలి అనే పంతం కనిపిస్తుంది. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఆయన ముఖ్యమంత్రి మమతతో వ్యవహరించిన ఘర్షణాత్మక తీరు ఇదే తరహాలో కనిపించింది. ఇప్పుడు అది రాజ్యసభ నిర్వహణలోనూ కొనసాగుతోందని విమర్శల అభిప్రాయం. రాజ్యసభ చైర్మెన్‌గా ఉంటూ కూడా రాజకీయపరంగా, ఆయన బిజెపికి అత్యంత దగ్గరగా ఉండటం ప్రతిపక్షాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఒక రాజ్యాంగ పదవిని అధిష్టించిన నాయకుడు ఇలా పార్టీ విధానాలకు అనుకూలంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థల పటిష్టతను దెబ్బతీయగలదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ధన్‌ఖడ్ ప్రవర్తన భారత పార్లమెంటరీ వ్యవస్థలో వస్తున్న మార్పులను హైలైట్ చేస్తోంది. రాజ్యసభ చర్చలు ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నాయి. ఈ పరిస్థితిని మరింత బలపరిచేలా ధన్‌ఖడ్ వైఖరి ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ చైర్మన్‌గా వ్యవహరించిన తీరు విమర్శలకు గురవుతోంది. ప్రతిపక్షాల అభిప్రాయాలను గౌరవించడం, పార్టీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించడం అవసరం. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యసభకు అవసరమైన గౌరవం, సమతుల్యతను ఆయన పరిరక్షిస్తారా లేదా పార్టీ విధానాలకు మాత్రమే తలవంచుతారా అనేది ఆయన వారసత్వం నిర్ణయిస్తుంది. ఆయన వైఖరికి బాధలు పడిన విపక్షాలు చరిత్రలో మొదటిసారి అవిశ్వాస తీర్మానం కోసం నోటీసు ఇచ్చింది. ప్రజాస్వామ్య విలువలను కాపాడే నాయకులు దేశానికి అత్యంత అవసరం. ధన్‌ఖడ్ వ్యవహారం ఈ విషయంలో నిరంతరం ఆక్షేపణా దృష్టిని ఆకర్షించే అంశంగా మిగులుతుంది.

# ఈశాన్యంలో పర్యాటకానికి భారీ సవాళ్లు





పర్యాటకం నిస్సందేహంగా ప్రపంచంలో అతిపెద్ద, వేగంగా వృద్ధి చెందుతున్న పరిశ్రమ. ఆర్థిక అభివృద్ధి విస్తరణకు ఉద్యోగాల కల్పన ద్వారా ఆదాయం, పంపిణీలో అసమానతల తగ్గింపునకు పర్యాటకానికి గల సత్తాను గుర్తించి చాలా వరకు ప్రభుత్వాలు దానిని ప్రోత్సహిస్తుంటాయి. ఈశాన్య భారతంలో రెవెన్యూ సాధనకు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ప్రధాన రంగంగా పర్యాటకానికి నిధులు సమకూరుస్తున్నారు. ఈశాన్యంలో ప్రతిపాదిత థాయ్ పెట్టుబడిలో ప్రధాన ప్రోత్సాహక రంగాల్లో ఒకటిగా పర్యాటకం స్థానం పొందింది. ఈశాన్యంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు ప్రోత్సహించడం, 'లుక్ ఈస్ట్ పాలసీ' (ఎల్ఇపి తూర్పు వైపు దృష్టి) ప్రధానంగా ఆస్కారం ఇచ్చే ప్రాంతంగా ప్రచారం చేయడం అనే రెండు అంచెల లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం ఈశాన్యంలోని రాష్ట్ర ప్రభుత్వాలు విధానపరమైన పలు చర్యలు తీసుకున్నాయి. సర్క్యూట్లు, మార్కెటింగ్ పటిష్టత వంటి రాష్ట్రాల మధ్య, అంతర్ రాష్ట్ర పర్యాటక ప్రణాళికల సమన్వయానికి వివిధ రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యంతో ఈశాన్య రాష్ట్రాల పర్యాటక ఫోరమ్ (ఎన్ఇఎస్‌టి నెస్ట్)ను ఈశాన్య మండలి (ఎన్ఇసి) 2008లో ఏర్పాటు చేసింది. ఈశాన్య భారతంలోని విభిన్న సంస్కృతులు, భాష, కళ, సంగీతం, ఆహార్యం, పండుగలు, మతం, జంతుజాలం, వృక్షజాలం ప్రపంచం అంతటి నుంచి పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. ప్రకృతి రమణీయకతకు అది పేరొందిన ప్రాంతం, ప్రపంచంలో సంపన్న జీవభౌగోళిక ప్రాంతాల్లో ఒకదాని మధ్యలో అది ఉంది. అది ఆర్థిక వనరుల ఖజానా కూడా. దానికి సాంస్కృతిక, జాతిపరమైన వారసత్వ సంపద ఉంది. దానితో అది పర్యాటకులకు ప్రీతిపాత్రమైన ప్రదేశం అవుతోంది. ఈశాన్య రాష్ట్రాల్లో ఆదాయం, ఉపాధి అవకాశాల కల్పనకు పర్యాటకానికి ఇతోధిక శక్తి ఉన్నది. ఈశాన్య భారతం కేవలం జంతుజాలం, వృక్షజాలం సమ్మిశ్రమంగానే కాకుండా జీవ వైవిధ్యంలో అసాధారణంగా సుసంపన్నం కావడం కూడా అందుకు కారణం. అంతేకాకుండా, ఈశాన్యంలోని వివిధ ప్రదేశాల్లో వన్యప్రాణి అభయారణ్యాలు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించగలవు. పర్యాటక పరిశ్రమ పరంగా ఆర్థిక అభివృద్ధికి విశేష అవకాశాన్ని కాపాడుతూ ఈశాన్య రాష్ట్రాల్లో ఈ రంగం ప్రాధాన్యాన్ని అన్వేషించడం ఒక సవాల్. ఈశాన్య భారతానికి సంబంధించి, ఈ ప్రాంతానికి సాంస్కృతిక వారసత్వ సంపద, ప్రకృతి రమణీయకతతో పర్యాటకానికి అపార అవకాశం ఉన్నప్పటికీ పర్యాటకం అభివృద్ధికి సరైన చొరవ ఇంత వరకు తీసుకోలేదు. ఈశాన్య ప్రాంతంలో పర్యాటక ప్రోత్సాహానికి ఒక సమీకృత దృక్పథం తక్షణావసరం. సమర్థమైన, సముచిత అనుసంధానం ఒక పర్యాటక ప్రదేశం అభివృద్ధికి ముఖ్యమైన అంశాల్లో ఒకటి. ఇందు నిమిత్తం, భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వశాఖ ఆర్‌సిఎస్‌ఉడాన్ పథకాన్ని ప్రారంభించింది. అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రాంతీయ గగనయాన అనుసంధానానికి వీలు కల్పించడం/ పటిష్టం చేయడం దాని ప్రాథమిక లక్ష్యం. దిగ్గజ ప్రదేశాలు సహా ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలకు అనుసంధానాన్ని మరింత మెరుగుపరిచే ధ్యేయంతో చాంపియన్ సర్వీస్ సెక్టార్ స్కీమ్ (సిఎస్ఎస్ఎస్) కింద సాధ్యత లోటు నిధుల భర్తీ (విజిఎఫ్) రూపంలో ఆర్థిక సహాయం అందజేయడానికి పౌర విమానయాన మంత్రిత్వశాఖతో పర్యాటక మంత్రిత్వశాఖ సహకరించుకుంటున్నది. అయితే, ఈ పథకాలు సరిగ్గా పని చేయడం లేదు. సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్ సమీపంలోని పక్యాంగ్ విమానాశ్రయం 4646 అడుగుల ఎత్తులో గ్యాంగ్‌టక్‌కు దాదాపు 31 కి.మీ దూరంలో ఉన్నది. పక్యాంగ్ విమానాశ్రయం భారత్‌లోని అత్యంత ఎత్తైన ఐదు విమానాశ్రయాల్లో ఒకటి. అది ఈశాన్య భారతంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమైన తొలి హరిత విమానాశ్రయం కూడా. సిక్కిం రాష్ట్రంలోని ఏకైక విమానాశ్రయం అది. ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ఆర్భాటం గా 2018 సెప్టెంబర్ 24న ఆ విమానాశ్రయానికి ప్రారంభోత్సవం చేశారు. అయితే, దృశ్యమాన విమాన నిబంధనావళి (విఎఫ్ఆర్) విమానాశ్రయంగా ప్రణాళిక రచన, రూపకల్పన చేసినప్పటికీ తెలిసిన వాతావరణ పరిస్థితుల కారణంగా వాణిజ్య విమాన సర్వీసులకు అంతరాయం కలుగుతోంది. నిర్వాసితులైన స్థానిక గ్రామస్థుల ఆందోళన, విమానం తిరిగే ప్రదేశం సమస్యలతో పాటు ఆ దృశ్యమాన సమస్యల కారణంగా మొత్తం ప్రాజెక్టు వృథా ప్రయాసగా మారింది. పర్యాటకం అభివృద్ధికి అనుసంధానం ఒక ప్రధాన అంశం. కానీ స్థానిక సమాజాల ప్రమేయానికి అవకాశం కల్పించడం మరింత ముఖ్యం. పర్యాటక, పౌర విమానయాన శాఖ గణాంకాల ప్రకారం, గత మార్చి 31 వరకు సిక్కిం రికార్డు స్థాయిలో 2,90,401 మంది పర్యాటకులను స్వాగతించింది. వారిలో 2,56,537 మంది దేశీయ అతిథులు కాగా, 30,864 మంది విదేశీ సందర్శకులు. 2023 అక్టోబర్‌లో విధ్వంసకర ఆకస్మిక వరదల వల్ల అపారంగా నష్టపోయిన సిక్కిం అతిథేయ పరిశ్రమ పునర్నిర్మాణానికి ఈ పెరుగుదలను ఒక కారణంగా పేర్కొన్నారు. ఈశాన్య భారతం రమణీయకత అన్వేషణకు నదీ విహారయాత్రను ఒక విలక్షణ, విశ్రాంతికర మార్గం, ప్రకృతి ప్రేమికులు, సాహసాభిలాషులకు ప్రముఖమైన నదీ విహారయాత్ర ప్రదేశాలు అనేకం ఈ ప్రాంతంలో ఉన్నాయి. బ్రహ్మపుత్ర నదీ విహారయాత్ర పర్యాటకులకు బాగా ఇష్టమైనది. దీనిని ప్రపంచంలో అత్యంత రమణీయమైన నదీ విహార యాత్రల్లో ఒకటిగా పరిగణిస్తుంటారు. ఈ విహారయాత్ర అసోం మధ్య భాగంలో మిమ్మల్ని తీసుకువెళుతుంది. మీరు ఈ ప్రాంత వారసత్వ సంపదను అన్వేషించగలరు. తేయాకు తోటలు సందర్శించగలరు, స్థానిక జీవన విధానాన్ని అనుభవించగలరు. మీరు ఒంటికొమ్ము ఖడ్గమృగాలు, ఏనుగులు, పులులు సహా ఈ ప్రాంతంలోని సుప్రసిద్ధ వన్యప్రాణులు కొన్నిటిని మీరు చూడగలరు. ప్రపంచంలో అత్యంత సుదీర్ఘ నదీ విహారయాత్ర గంగా విలాస్. ఇది ఉత్తరప్రదేశ్‌లోని కాశీ నుంచి బంగ్లాదేశ్ మీదుగా అసోంలోని దిబ్రూగఢ్ వరకు ఉత్సుకత కలిగించే 3,200 కిమీ దూరం సాగుతుంది. గంగా విలాస్ నదీ విహార యాత్ర టిక్కెట్ ధర మొత్తం 51 రోజుల ప్రయాణానికి ప్రయాణికునికి రూ. 50 నుంచి రూ. 55 లక్షల వరకు ఉంది. రోజుకు గంగా విలాస్ విహారయాత్ర టిక్కెట్ ధర పర్యాటకునికి సుమారు రూ.25 వేల నుంచి రూ. 50 వేల వరకు ఉంది. లగ్జరీ విహారయాత్రను అంతర లగ్జరీ రివర్ క్రూజెస్ నిర్వహిస్తుండడం ఇందుకు కారణం. అటువంటి అధిక ధర పర్యాటక కార్యక్రమం స్థానిక ఆర్థిక వ్యవస్థకు దోహదం చేయకపోవచ్చునని, ఉపాధి కల్పించకపోవచ్చునని విమర్శకులు అంటున్నారు. అటువంటి విహారయాత్ర సాధ్యతనూ ప్రశ్నిస్తున్నారు. నాగాలాండ్ పర్వతసానువుల్లో నడక నుంచి త్రిపురలోని పురాతన శిథిలాలను అన్వేషించడం వరకు ఈశాన్య భారతంలో విలక్షణమైన, సంప్రదాయేతర అనుభవాలు పుష్కలంగా ఉంటాయి. కొన్ని ఇతర సంప్రదాయేతర పర్యాటక విశేషాలు. ఎగువ అసోం అత్యంత నాణ్యమైన టీకి ప్రసిద్ధి, అది దిబ్రూగఢ్, తీన్‌సుకియా, జోర్హాట్ టీ ఎస్టేట్‌ల అన్వేషణకు సందర్శకులకు అవకాశం కల్పిస్తుంది. ఎగువ అసోంలో సందర్శించదగిన కొన్ని పాప్యులర్ టీ ఎస్టేట్‌లలో మనోహరి టీ ఎస్టేట్, మన్‌కోట్ట టీ ఎస్టేట్, నాందంగ్ టీ ఎస్టేట్, దెహింగ్ టీ ఎస్టేట్ ఉన్నాయి. దిబ్రూగఢ్ టీ ఎస్టేట్ అసోంలో ఉన్న చారిత్రక టీ ఉద్యానం. అది భారత్‌లోని అత్యంత ప్రాచీన టీ ఎస్టేట్‌లలో ఒకటి. దిగువ అసోం సుప్రసిద్ధ బార్పేట, గోల్పార తేయాకు తోటలు సహా పెక్కు టీ ఎస్టేట్‌లకు నెలవు. సందర్శకులు మార్గనిర్దేశక తేయాకు తోటల్లో పర్యటించవచ్చు, ఈ ప్రాంతంలోని టీ చరిత్ర తెలుసుకోవచ్చు, వివిధ రకాల టీల రుచి చూడవచ్చు. హల్మరి టీ ఎస్టేట్, మానస్ నేషనల్ పార్క్ కూడా దిగువ అసోంలో పాప్యులర్ పర్యాటక ప్రదేశాలు. అంబికానగర్ టీ ఎస్టేట్, ఛుబన్ లోయ టీ ఎస్టేట్ కచార్‌లో టీ పర్యాటకానికి పాప్యులర్ ప్రదేశాలు. త్రిపురేశ్వరి టీ ఎస్టేట్, హీరాచెర్ర టీ ఎస్టేట్ త్రిపురలో టీ పర్యాటకానికి పాప్యులర్ ప్రదేశాలు. మావ్లిన్‌గోట్ టీ ఎస్టేట్, లకీర్‌స్యూ టీ ఎస్టేట్ మేఘాలయలో టీ పర్యాటకానికి పాప్యులర్ ప్రదేశాలు. ఇక తెమి టీ ఎస్టేట్ సిక్కిం రాష్ట్రంలో గల ప్రకృతి రామణీయకత గల తేయాకు తోట. ఆ తోట ఎక్కువ నాణ్యమైన టీకి ప్రసిద్ధి, సందర్శకులు తేయాకు తోటల్లో మార్గనిర్దేశక పర్యటనలు జరిపేందుకు అవకాశం కలిగిస్తుంది, వారు టీ తయారీ ప్రక్రియ గురించి తెలుసుకోవచ్చు, రకరకాల టీలను రుచి చూడవచ్చు. సందర్శకులు నేరుగా ఎస్టేట్ నుంచి టీ కొనవచ్చు, ఆన్‌సైట్ గెస్ట్ హౌస్‌లో బస చేయవచ్చు. టీ పర్యాటకం వృద్ధి చెందుతున్న పరిశ్రమ, సందర్శకులకు తేయాకు తోటల అన్వేషణకు అవకాశం కల్పిస్తుంది, వారు టీ తయారీ ప్రక్రియ నేర్చుకోవచ్చు, రకరకాల టీలను రుచి చూడవచ్చు. విలక్షణమైన, ప్రకృతి రమణీయకత ప్రదేశాలు అనేకం ఉన్నప్పటికీ దేశంలోని ఈశాన్య ప్రాంతం భారత్‌లో ఇప్పటికీ అత్యల్పంగా సందర్శిస్తున్న ప్రదేశంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేస్తున్నా, ప్రోత్సహిస్తున్నా, మార్కెటింగ్ చేస్తున్నా, రాష్ట్రాల్లో ప్రదర్శనలు, పర్యాటకం అభివృద్ధి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత పత్రం భారత ఈశాన్య రాష్ట్రాల్లో పర్యాటకాన్ని పరిశీలిస్తోంది.

పర్యాటకుల రాక అసోంలో అధికంగాను, నాగాలాండ్‌లో తక్కువగా ఉన్నట్లు విదితం అవుతోంది. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో పర్యాటక రంగాల వాటా అసోంలో అధికంగా ఉన్నది.పర్యాటకుల రాక వృద్ధి రేటుకు సంబంధించినంత వరకు అరుణాచల్‌ప్రదేశ్‌లో వృద్ధి రేటు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే 55 శాతం అధికంగా ఉన్నది. పర్యాటక జనాభా సాంద్రత (డిటిపి), తలసరి పర్యాటకుల రాక (పిసిటి) సిక్కింలో వరుసగా 101.57 శాతం, 1.19 శాతం అధికంగా, నాగాలాండ్‌లో 1.35 శాతం, 0.01 శాతం కనిష్ఠంగా ఉన్నాయి. ఈశాన్య పర్యాటకం అభివృద్ధికి, రాష్ట్రాల మధ్య సమానంగా లేని ప్రదర్శనకు ప్రధాన అవరోధాలు అనేక ఈశాన్య రాష్ట్రాల్లో తగినన్ని నిధులు లేకపోవడం, మౌలిక వసతులు, రవాణా కొరత, ప్రత్యామ్నాయ రవాణా వనరుల కొరత, మార్కెటింగ్, సరిహద్దు సమస్యలు, ఉగ్రవాద ప్రభావం, పర్మిట్ వ్యవధి, ఇన్నర్ లైన్ పర్మిట్. పర్యాటకం అభివృద్ధి కోసం అవరోధాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 18 - డిసెంబర్ - 2024

ఈ గింజలను రాత్రి నీళ్లల్లో నానబెట్టి ఉదయాన్నే తింటే..

# అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..



అవిసె గింజల్లో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. అవిసె గింజల వినియోగం శరీరానికి అవసరమైన పోషణను అందించడమే కాకుండా దాని రెగ్యులర్ వినియోగం అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అవిసె గింజలు ఎలాంటి ఆరోగ్య సంబంధిత సమస్యలతో మనకు సహాయపడతాయో ఇక్కడ తెలుసుకుందాం. అవిసె గింజలలో ఔషద గుణాలతో పాటు, ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. వీటిలో లిగ్నాన్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రొటీన్, విటమిన్ బి, మెగ్నీషియం, మాంగనీస్, ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ , ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు తీసుకోవడం వల్ల ప్రమాదకర వ్యాధుల ముప్పు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణ: అవిసె గింజలు అధిక రక్తపోటును తగ్గిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం. ఇది చర్మం మరియు జుట్టుకు కూడా మంచిది. వీటిని మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి మన శరీరాన్ని కాపాడుతుంది. జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది: నానబెట్టిన అవిసె గింజలను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అవిసె గింజలలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. మీరు మలబద్ధకం సమస్య నుండి విముక్తి పొందుతారు. మీ ఆహారంలో వేయించిన అవిసె గింజలను చేర్చుకోవడం ద్వారా మీరు మలబద్ధకం, అజీర్ణం, కడుపులో గ్యాస్ మొదలైన వాటి నుండి ఉపశమనం పొందవచ్చు. మధుమేహం నియంత్రణ: డయాబెటిక్ పేషెంట్లలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో అవిసె గింజలు సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి కూడా మంచిది. క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది: అవిసె గింజలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఈస్ట్రోజెనిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్, ఇతర రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడుతుంది.

## చలికాలంలో మిరియాలను ఇలా తీసుకుంటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?



చలికాలంలో దగ్గు, జలుబు రావడం కామన్.. వీటికి ఇంగ్లిష్ మందులను వాడిన కొంతవరకు ఉపశమనం పొందుతారు.. కానీ మళ్లీ అదే విధంగా జలుబు, దగ్గు ఉంటాయి.. ఇలాంటి వాటికి ఇంట్లో దొరికే మిరియాలను వాడటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.. చలికాలంలో మిరియాలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. నల్ల మిరియాలు నల్ల బంగారం అని కూడా అంటారు. నల్ల మిరియాలలో చాలా ఆరోగ్యకరమైన అంశాలు ఉన్నందున, ఇది విలువైన పదార్థంగా పరిగణించబడుతుంది. నల్ల మిరియాలు అనేక ఆర్యువేద ఔషధాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. అందుకే నల్ల మిరియాలను ఔషధ గుణాలున్న బ్లాక్ గోల్డ్ అంటారు.. ఇవి బరువును తగ్గించడంలో సహాయ పడుతుంది.. మీరు బరువు తగ్గాలని మరియు మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే, నల్ల మిరియాలు సులభమైన మార్గం.. ఉదర సమస్యలు కూడా తగ్గుతాయి.. మిరియాలు క్యాన్సర్‌ను నిరోధించే గుణాలను కూడా కలిగి ఉన్నాయి. రెగ్యులర్‌గా ఉపయోగించడం యాన్సర్‌ను నివారించవచ్చు మరియు రోజువారీ ఆహారంలో నల్ల మిరియాలు ఉపయోగించడం వల్ల అనేక రకాల క్యాన్సర్ కణాలు శరీర అవయవాలపై ప్రభావం చూపకుండా నిరోధిస్తుంది.. మీరు ఆహారంలో నల్ల మిరియాలు జోడించడం వల్ల మీ జీర్ణక్రియ ప్రక్రియ సులభం అవుతుంది. కొన్ని ఆహారాలు అజీర్తిని కలిగిస్తాయి, మీరు దీనిని నివారించాలనుకుంటే, నల్ల మిరియాలు ఉపయోగించడం చాలా మంచిది.. అంతేకాదు ఈ మిరియాలు రక్తానికి సరైన మొత్తంలో చక్కెర స్థాయి అవసరం. కానీ మన ఆహారంలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, ఈ చక్కెర శాతం తగ్గవచ్చు లేదా పెరగవచ్చు. కానీ బ్లాక్ పెప్పర్ గ్లూకోజ్ మెటబాలిజం బ్యాలెన్స్ చేస్తుంది. అందుకే మధుమేహం ఉన్నవారు నల్ల మిరియాలు కలిపిన ఆహారాన్ని కూడా తీసుకోవచ్చు.. నల్ల మిరియాలు తీసుకోవడం వల్ల చర్మ రక్షణకు సహాయపడుతుంది. మొటిమలు, కాలానుగుణ అలెర్జీలు, ముడతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది.. ఇంకా ఎన్నో సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.. నోట్ : ఇంటర్నెట్ లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

## చికెన్ ను ఇలా తింటున్నారా? అయితే ఈ విషయాలను తప్పక తెలుసుకోవాలి..



నాన్ వెజ్ ప్రియులకు చికెన్ అంటే ప్రాణం.. రకరకాల వెరైటీలను చేసుకొని కడుపునిండా లాగిస్తారు.. కొవ్వు తక్కువగా ఉండడం పోషకాహార పదార్థాలు ఎక్కువగా ఉండడంతో పాటు శరీరానికి ప్రయోజనం కలిగించే మూడో సాటిరేటెడ్ కొవ్వులు కోడి మాంసంలో గణనయంగా ఉంటాయి. ఈ కొవ్వులు కుండ సంబంధిత ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. అయితే చికెన్ ను స్కిన్ తో తినడం మంచిదా? నార్మల్ గా తినడం మంచిదా? అనే సందేహాలు రావడం కామన్.. ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. స్కిన్ లో 32 శాతం కొవ్వుంటుంది. అంటే ఒక కిలో చికెన్ స్కిన్ తింటే అందులో 320 గ్రాములు కొవ్వు ఉంటుందని పోషకాహారం ఇప్పుడు చెబుతున్నారు. చికెన్ స్కిన్ లో ఉండే కొవ్వులో మూడింటిలు అసంతృప్తి కొవ్వులు ఉంటాయి. వీటిని మంచి కొవ్వుగా పిలుస్తారు.. ఈ స్కిన్ ను తీసుకోవడం వల్ల 60 శాతం కొవ్వును కలిగి ఉంటాయని చెబుతున్నారు.. 170 గ్రాముల స్కిన్లెస్ చికెన్ తింటే 284 క్యారెలు శరీరంలోకి చేరుతాయి. ఈ క్యాలరీలో 80 శాతం ప్రోటీన్ల నుంచి కూడా అధిక క్యాలరీలను పొందుతారు.. ఏ రకంగా చూసిన చికెన్ ను స్కిన్ లేకుండా తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.. చికెన్ ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచుతారు. దాన్ని బయటకు తీసి సాధారణ ఉష్ణోగ్రతకు తెచ్చిన తర్వాత సూక్ష్మజీవులు మళ్ళీ పెరగడం మొదలవుతాయి. అందుకే ఒకసారి ఫ్రిడ్జ్ నుంచి బయటకు తీసి సాధారణ ఉష్ణోగ్రతకు తెచ్చిన ఆహార పదార్థాలు మళ్ళీ ఫ్రిజ్లో పెట్టకూడదు.. కొన్ని రకాల హానికర క్రీములు వస్తాయి.. పదే పదే వాటిని వేడి చేసుకొని తినడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.. ఇది గుర్తు పెట్టుకోండి..

## కరివేపాకును ఇలా వాడితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా? ఆ సమస్యలు మాయం..



ఈరోజుల్లో మారిన ఆహారపు అలవాట్లు.. వాతావరణంలో మార్పుల వల్ల కొత్త కొత్త అనారోగ్య సమస్యలు కూడా వస్తుంటాయి.. అందులో దీర్ఘ కాలిక వ్యాధులు బీపి షుగర్ లు ఎక్కువ.. ఇవి ఒక్కసారి వస్తే పోవడం చాలా కష్టం.. చాలా మంది ఇప్పుడు అధిక రక్త పోటు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. బీపీ వల్ల ఎక్కువగా గుండెకు ఇబ్బంది అవుతుంది. ఈ బీపీ సమస్యను ట్యాబ్లెట్స్ తో కాకుండా నేచురల్ గా కరివేపాకుతో కూడా అదుపు చేయవచ్చు.. ఎలానో ఇప్పుడు తెలుసుకుందాం.. కరివేపాకు వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తగ్గుతాయని అందరికీ తెలుసు.. శరీరానికి అవసరం అయ్యే ఎన్నో రకాల పోషకాలు ఉన్నాయి. వీటిని ఆహారాల్లో ప్రతి రోజు వినియోగించడం వల్ల పలు రకాల దీర్ఘకాలిక సమస్యలను కంట్రోల్ లోకి తీసుకు రావచ్చు.. ఈ కరివేపాకులో పాలీ ఫెనాల్స్, ఫ్లేవ నాయిడ్స్ వంటివి అధిక మోతాదులో ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గించు కోవచ్చు.. నరాల బలహీనత, బిపిని కంట్రోల్ చెయ్యొచ్చు.. అందుకే ఉదయం గుప్పెడు ఆకులను తినాలని నిపుణులు సూచిస్తున్నారు.. కరివేపాకులో పొటాషియం అధికంగా ఉంటుంది.. రోజూ కరివేపాకు రసాన్ని తాగితే తక్కువ సమయంలోనే రక్త పోటు కంట్రోల్ అవుతుంది. అలాగే సోడియం ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది.. వాసోడైలేషన్ ను ప్రోత్సహించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది.. దాంతో రక్త ప్రవాహాన్ని సాఫీగా జరిగేలా చేస్తుంది.. గుండె జబ్బుల నుంచి కాపాడుతుంది.. అలాగే జీర్ణ సమస్యలను కూడా దూరం చేస్తుంది.. జుట్టు, చర్మ సమస్యలను పూర్తిగా తగ్గిస్తుంది.. నోట్ : ఇంటర్నెట్ లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

# కూల్ డ్రింక్ తాగడం వల్ల ఇన్ని సమస్యలా.. తెలుసుకుంటే షాక్ అవుతారు..





స్నేహితులతో టైం పాస్ కోసం.. తిన్నది అరిగించుకోవడం కోసమో చాలామంది కూల్ డ్రింక్స్ తాగుతున్నారు. కొందరికి సందర్భం ఏదైనా మెల్లగా కూల్ డ్రింక్ కడుపులో పడితే ఆ హాయే వేరు. కానీ శీతలపానీయమే కదా అని అదే పనిగా ఎక్కువగా తాగితే కొంప ముంచుతుంది. వీటిని ఎక్కువగా తాగటం వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు చెప్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దవాళ్ల వరకు కూల్ డ్రింక్స్ చాలా ఎక్కువగా తాగుతూ ఉంటారు. దాహం తీరుతుందని చల్లగా ఉండే శీతల పానీయాన్ని గటగట తాగేస్తారు. ఇంటికి అతిథులు వచ్చిన.. టూర్లకు వెళ్లిన.. కూల్ డ్రింక్స్ కచ్చితంగా ఉండాల్సిందే. చూడటానికి రకరకాల రంగుల్లో చల్లగా ఉంటాయి కూల్ డ్రింక్స్. ఇటీవల రోజుల్లో వీటిని తాగే వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. వేసవి వస్తే చాలు శీతలపానీయాలు ఇంకా ఎక్కువగా త్రాగుతున్నారు. కానీ కూల్ డ్రింక్స్?ను అదే పనిగా తాగటం వలన లేనిపోని రోగాన్ని కొని తెచ్చుకున్నట్టే అంటున్నారు డాక్టర్లు. అతిగా కూల్ డ్రింక్స్ తాగటం వలన దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. శీతల పానీయాలు లేదా సోడా డ్రింక్స్ వంటి స్వీట్ టేస్ట్ పానీయాలు ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదంటున్నారు. కూల్ డ్రింక్స్ తాగి సంతృప్తి చెందినప్పటికీ ఈ పానీయాలు ప్రాణాంతక వ్యాధులను పెంచుతాయి. ఇటువంటి పానీయాలను సేవిస్తే మహిళలకు మరింత ప్రమాదం అంటున్నారు నిపుణులు. శీతల పానీయాలు సేవిస్తే బరుగు పెరుగుతామని చాలామంది మహిళలు భావిస్తారు. బరువు మాత్రమే కాదు సోడా పానీయాలు కాలేయం, క్యాన్సర్?తో పాటు అనేక అనారోగ్య సమస్యలను తెచ్చిపెడతాయి. కొన్నిసార్లు పిజ్జా, బిర్యానీ, బర్గర్లతో శీతల పానీయాలు విచ్చలవిడిగా తాగేస్తూ ఉంటాం. ఇవి కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని వైద్యులు చెబుతున్నారు. కూల్ డ్రింక్ పురుషులు, స్త్రీలకు అసలు ప్రయోజకరమైతే కాదు. వీటిలో పోషకాలు ఉండవు. ఈ పానీయాలను కృత్రిమ చక్కెరతో తయారుచేశారు. ఇలాంటి పానీయాలను క్రమం తప్పకుండా తాగటం వలన ఊబకాయం, మధుమేహం, క్యాన్సర్, కాలేయం దెబ్బ తినడం, జీర్ణ సమస్యలు వస్తాయి. కూల్ డ్రింక్స్ తాగడం వలన పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువ శాతం సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. లివర్ క్యాన్సర్?తో పాటు ప్రెగ్నెన్సీ , గుండెపోటు ఇలాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఈ శీతల పానీయాలు తాగడం వలన మహిళల్లో ఫై బ్రోస్ , ఫిరోసిస్ వంటి కాలేయంలో మంట వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. కాలేయ క్యాన్సర్ తో పాటు రొమ్ము మరికొన్ని అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

## రోజూ గుడ్డు తింటే ఏమవుతుందో తెలుసా..? తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు..!



రోజు వారి ఆహారంలో గుడ్డు తీసుకోవడం వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయి. ఇందులో శరీరానికి కావాలసిన పోషకాలన్నీ ఉంటాయి. అందుకే గుడ్డును సూపర్ ఫుడ్ అని అంటారు. ప్రతిరోజూ గుడ్లు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. గుడ్లు మీకు పుష్కలంగా ప్రొటీన్లను అందిస్తాయి. రోజూ గుడ్డు తింటే కండరాలు బాగా ఏర్పడి రక్తపోటు తగ్గుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు నిర్వహణలో సహాయపడుతుంది. గుడ్డులోని తెల్లసొనలో 50 శాతం ప్రొటీన్, పచ్చసొనలో 90 శాతం కాల్షియం, ఐరన్ ఉంటాయి. వ్యాయమాలు చేసేవారు, బరువు తగ్గాలనుకునేవారు బ్రేక్‌ఫాస్ట్‌లో ఎగ్ తినడం వల్ల మధ్యాహ్నం ఆకలి ఎక్కువగా వేయదని అంటున్నారు. బరువు తగ్గడానికి ప్రయత్నించేవారు, ఆకలిని నియంత్రించుకోవాల్సిన పని లేదు. తక్కువ క్యాలరీలు, ఎక్కువ ప్రొటీన్‌లు ఉండే గుడ్లను ఆహారంగా తీసుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. ప్రతిరోజూ గుడ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. బలమైన కండరాలు: గుడ్లలోని ప్రొటీన్ కండరాలతో సహా శరీర కణజాలాలను నిర్వహించడానికి, మరమ్మతు చేయడంలో సహాయపడుతుంది. మెదడు ఆరోగ్యం: గుడ్లలో మెదడు, నాడీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. శక్తి ఉత్పత్తి: శరీరానికి శక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన అన్ని పోషకాలను గుడ్లు కలిగి ఉంటాయి. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థ: రోగనిరోధక వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి గుడ్లలోని విటమిన్ ఎ, విటమిన్ బి-12, సెలీనియం ముఖ్యమైనవి. గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తక్కువ: గుడ్లలోని కోలిన్ అమినో యాసిడ్ హోమోసిస్టీన్‌ను విచ్ఛిన్నం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, ఇది గుండె జబ్బులకు దారితీస్తుంది. ఆరోగ్యకరమైన గర్భం: గుడ్లలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది స్పైనా బిఫిడా వంటి పుట్టుకతో వచ్చే లోపాలను నివారిస్తుంది. కంటి ఆరోగ్యం: వృద్ధాప్య అంధత్వానికి ప్రధాన కారణం అయిన మాక్యులార్ డీజెనరేషన్‌ను నివారించడంలో గుడ్లలోని లుటిన్, జియాక్సంతిన్ సహాయపడతాయి. గుడ్డులోని ఇతర విటమిన్లు కూడా మంచి దృష్టిని ప్రోత్సహిస్తాయి. బరువు తగ్గడంలో సహాయపడుతుంది: గుడ్లలో ఉండే ప్రొటీన్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఇది అల్పాహారం చేయాలనే కోరికను తగ్గిస్తుంది. ఒక వ్యక్తి ఎక్కువ కేలరీలు తీసుకోవడం తగ్గిస్తుంది. చర్మ ఆరోగ్యం: గుడ్లలోని కొన్ని విటమిన్లు, మినరల్స్ ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహించడంలో, శరీర కణజాలాల విచ్ఛిన్నతను నిరోధించడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ,

మంచి ఆరోగ్య అనుభూతిని కలిగిస్తుంది. గుడ్ల ఆరోగ్య ప్రయోజనాలను పొందేందుకు, ప్రతి ఒక్కరూ వాటిని సమతుల్య ఆహారంలో భాగంగా తినాలి.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగుతున్నారా? వెంటనే ఈ అలవాటు మానుకోండి.. లేదంటే



గ్రీన్ టీ శరీరానికి చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా లావు తగ్గాలనుకునే వారు గ్రీన్ టీకి మించిన ప్రత్యామ్నాయం లేదు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల క్యాన్సర్, అల్జీమర్స్, స్ట్రోక్, డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. అంతేకాకుండా గ్రీన్ టీ తాగడం వల్ల చర్మంపై వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. అయితే సరైన ప్రయోజనాలను పొందడానికి గ్రీన్ టీ ఎంత పరిమాణంలో తాగాలి? ఏ వేళలో తాగాలి? వంటి వివరాలు మీ కోసం.. కొంతమంది రోజుకు రెండు కప్పుల గ్రీన్ టీ తాగితే, మరికొందరు ఐదు నుంచి ఆరు కప్పుల వరకు తీసుకుంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతారని అనుకుంటారు. గ్రీన్ టీ తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. కాని ఖాళీ కడుపుతో గ్రీన్ టీ తాగే అలవాటు ఉంటే మాత్రం.. ఈ అలవాటు వెంటనే మార్చుకోవాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. గ్రీన్ టీని రెండు భారీ భోజనాల మధ్య తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందడానికి అవకాశం ఉంటుంది. భారీ భోజనం తర్వాత 2 గంటల ముందు లేదా 2 గంటల తర్వాత గ్రీన్ టీని త్రాగవచ్చు. ఈ టీలో మంచి కెఫిన్, కాటెచిన్‌లు ఉంటాయి. ఇవి జీవక్రియను పెంచడంలో సహాయపడే సమ్మేళనాలు. బరువు తగ్గేందుకు కూడా గ్రీన్ టీ భోజనాల మధ్య తాగడం మంచిది. గ్రీన్ టీ ఖాళీ కడుపుతో తాగితే పెద్దగా ప్రయోజనం ఉండదు. గ్రీన్ టీని రోజుకు 3-5 సార్లు తీసుకోవచ్చు. కానీ అంతకంటే ఎక్కువ తీసుకోకూడదు. అలాగే గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు, కెఫిన్ కూడా ఉంటాయి. గ్రీన్ టీని ఎక్కువగా తాగడం వల్ల నిద్రలేమి కలుగుతుంది.

# మొక్కే కదా అని చీప్‌గా చూడకు..

## అనారోగ్య సమస్యలకు బ్రహ్మాస్త్రం.. క్యాన్సర్ సహా 150 వ్యాధులకు దివ్యౌషధం..



మన చుట్టూ ఉన్న ప్రకృతిలో లభించే ఎన్నో రకాల మొక్కలు, పూలు, కాయలు, బెరడు వంటివి అనారోగ్య సమస్యలకు సంజీవనిలా పనిచేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదంలో అసంఖ్యాకమైన ఔషధ గుణాలు కలిగిన అనేక చెట్లు, మొక్కలు ఉన్నాయి. వాటి లక్షణాలను బట్టి ఆయా రోగాలకు అనేక మందులు, చికిత్సలో ఉపయోగిస్తారు. అలాంటి ఒక అద్భుత మొక్క రణపాల.. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, మొక్క పేరు ఎలా ఉంటుందో.. దాని పనితీరు కూడా అలాగే ఉంటుంది. ముఖ్యంగా కిడ్నీలో రాళ్లను కరిగించేందుకు ఈ మొక్క సూపర్ బూస్టర్‌గా పనిచేస్తుంది. రణపాల మొక్క ఎన్నో వ్యాధులను నయం చేసే గుణం కలిగివుంది. ఈ మొక్క ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబయోల్, యాంటీ ఫంగల్, యాంటీ హిస్టామైన్, అనాఫిలాక్టిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది యాంటీ బయోటిక్ లా పని చేస్తుంది. వగరు, పులుపుగా అనిపించే ఈ మొక్క ఆకులు చూడటానికి మందంగా ఉంటాయి. అనేక అనారోగ్య సమస్యలను పరిష్కరించటంలో బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మీరు కిడ్నీలో రాళ్ల సమస్యతో పోరాడుతున్నట్లయితే, మీరు రణపాల ఆకులను ఉపయోగించవచ్చు. రణపాల మొక్కలో ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్లు, గ్లైకోసైడ్‌లు, ట్రైటెర్పెనెస్, కార్డినోలైడ్‌లు, బుఫాడినోలైడ్‌లు, లిపిడ్‌లు, స్టెరాయిడ్స్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయి. క్యాన్సర్, బ్లడ్ షుగర్, ఫంగస్, వాపు, పొట్టలో పుండు, కాలేయ సమస్య, మూత్రపిండాల్లో రాళ్లు మొదలైన సమస్యలతో పోరాడే శక్తి దీనికి ఉంది. కిడ్నీలో రాళ్లను తొలగించడానికి కూడా రణపాల ఉపయోగపడుతుంది. కిడ్నీ స్టోన్స్ కాల్షియం ఆక్సలేట్ స్ఫటికాలతో తయారవుతాయి. స్టోన్‌క్రాప్ మొక్కలో సపోనిన్‌లు ఉంటాయి. ఇవి కాల్షియం ఆక్సలేట్ స్ఫటికాలను విచ్ఛిన్నం చేయగలవు. ఈ మొక్క ఆకులను తీసుకోవడం వల్ల మీ జీవితంలో రాళ్ల సమస్య ఉండదదంటున్నారు. రణపాల మొక్క ఆకులను వేడిచేసి గాయాల పైన పెట్టడం వల్ల గాయాలు త్వరగా మానిపోతాయి.. ఈ ఔషధ మొక్క మిమ్మల్ని కిడ్నీ స్టోన్స్ నుండి రక్షించడమే కాకుండా అనేక రుగ్మతలతో పోరాడే గుణాలను కలిగి ఉంది. ఇది నొప్పి, వాపును తగ్గించే శక్తిని కలిగి ఉంది. ఈ ఆకులను మొత్తగా నూరి తలకు పట్టి వేసినట్టుగా పెట్టుకోవడం వల్ల తల నొప్పి తగ్గుతుంది. ఈ ఆకుల పసరు తీసుకుని రెండు చుక్కలు చెవిలో వేసుకుంటే చెవినొప్పి తగ్గుతుంది. రోజు ఈ ఆకుల్ని తినడం ద్వారా జుట్టు రాలడం తగ్గుతుంది.

మధుమేహ బాధితుల్లో రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. కడుపు పూతల నుండి ఉపశమనం అందిస్తుంది. అలాగే, క్యాన్సర్ నుండి కూడా రక్షిస్తుంది.

# పట్టు చీరలో సంయుక్త.. సో గోర్జియస్ గురూ!



మాలీవుడ్ బ్యూటీ సంయుక్త మీనన్ కు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి ఫేమ్ సంపాదించుకున్నారు. తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు. వరుస హిట్స్ అందుకోవడం వల్ల గోల్డెన్ బ్యూటీ అనే ట్యాగ్ ను దక్కించుకున్నారు. మాలీవుడ్ మూవీ పాప్ కార్న్ తో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు.. ఆ తర్వాత వరుస చిత్రాల్లో నటించారు. తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించారు. మూడేళ్ల క్రితం ఎరిడ చిత్రంతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఏడాది తెలుగు సినీ ప్రియులకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ మూవీతో పలకరించారు సంయుక్త. అందులో టాలీవుడ్ హల్క్ రానా భార్యగా కనిపించి మెప్పించారు. తన అందం, అభినయంతో అలరించారు. ఆ తర్వాత నందమూరి కళ్యాణ్ బింబిసారలో హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేశారు. ఆ సినిమాతో మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. అదే ఏడాది గాలిపట -2 మూవీతో శాండల్ వుడ్ లోకి కూడా సంయుక్త ఎంట్రీ ఇచ్చారు. ఇక బింబిసార హిట్ తో తెలుగులో వరుస అవకాశాలు అందుకున్నారు. సార్ మూవీతో ఆమె కెరీర్ మలుపు తిరిగిందనే చెప్పాలి. అందులో తన నటనతో ఫిదా చేశారు. ఆ తర్వాత సాయి దుర్గ తేజ్ విరూపాక్షతో కెరీర్ లోనే ది బెస్ట్ హిట్ ను అందుకున్నారు. అనంతరం డెవిల్ లో నటించినా.. అనుకున్న స్థాయిలో హిట్ సాధించలేకపోయారు. ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. యంగ్ హీరో నిఖిల్ తో స్వయంభూ సినిమా చేస్తున్నారు. శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ తో చెరో చిత్రంలో యాక్ట్ చేస్తున్నారు. వాటితో పాటు మరికొన్ని మూవీలను లైన్ లో పెట్టినట్లు తెలుస్తోంది. అయితే సినిమాలతో బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటారు. ఎప్పటికప్పుడు పర్సనల్ తోపాటు కెరీర్ విషయాలను షేర్ చేసుకుంటూ ఉంటారు. కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. ఎక్కువగా చీరల్లో దిగిన ఫోటోస్ ను షేర్ చేస్తుంటారు. ట్రెడిషనల్ గా కనిపిస్తూనే మాయ చేస్తుంటారు. సింపుల్ అండ్ ప్లెయిన్ శారీస్ లో ఎక్కువగా ఫోటో షూట్ చేసి తన ఫ్యాన్స్ కు ట్రీట్స్ ఇస్తుంటారు అమ్మడు. తాజాగా కొత్త పిక్స్ ను షేర్ చేశారు. బనారస్ చీరలో అందాలు ఆరబోశారు. హెయిర్ లీవ్ చేసుకుని రకరకాల పోజులు ఇచ్చారు. సింపుల్ మేకప్ తో అందరినీ ఫ్లాట్ చేశారు. తన నవ్వు, చూపుతో మైండ్ బ్లాక్ చేశారు. సంయుక్త పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతుండగా.. ఫోటోలు చాలా బాగున్నాయని నెటిజన్లు చెబుతున్నారు. లైకులు కొడుతూ షేర్ చేస్తున్నారు. సో గోర్జియస్ సంయుక్త మేడం జీ అంటూ కామెంట్లు పెడుతున్నారు.



# తెల్ల గులాబీ.. మల్లె సొగసు.. ఆలియా స్టన్నింగ్!



ఓవైపు 'గ్రేటెస్ట్ షోమ్యాన్ ఆఫ్ ఇండియన్ సినిమా' రాజ్ కపూర్ 100వ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని కపూర్ కుటుంబం ఘనంగా సెలబ్రేషన్స్ నిర్వహిస్తోంది. ప్రధాని మోదీ సహా చాలామంది ప్రముఖులను ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కపూర్ కుటుంబం ఆహ్వానించింది. అట్టహాసంగా మొదలైన ఈ వేడుకలో టాప్ సెలబ్రిటీలు పాల్గొన్నారు. / అయితే కోట్లాది మంది వీక్షించే ఈ ఈవెంట్ లో అలియా భట్ కొత్త రూపంతో తళుకులీనింది. తెల్లటి చీర ధరించిన ఆలియా చేతిలోకి తెల్ల గులాబీ అందుకుని సిగ్గులమొగ్గవుతూ కెమెరాలకు ఫోజులిచ్చింది. ఆలియా అరవిరిసిన తెల్ల గులాబీలా అందంగా ఉందంటూ ప్రశంసిస్తున్నారు. మల్లెపువ్వు చీరలో తెల్ల గులాబీ చిక్కుకుంది! అంటూ ఆలియా రూపానికి అద్భుతమైన కాంప్లిమెంట్లు ఇస్తున్నారు కొందరు. మొత్తానికి ఆలియా ఈ కొత్త లుక్ లో అందరి దృష్టిని ఆకర్షించింది. రాజ్ కపూర్ 100వ పుట్టినరోజు వేడుకల రెడ్ కార్పెట్ ఈవెంట్‌లో అలియా భట్ డిజైనర్ లుక్ కి అద్భుతమైన స్పందనలు వచ్చాయి. చాలామంది బాలీవుడ్ భామలు దీనిపై స్పందించారు. ఆలియా సోదరి షాహీన్ భట్ ఆమె అందంగా కనిపించిందని పేర్కొనగా, భూమి పెడ్నేకర్ అద్భుతంగా కనిపించావ్ అంటూ ప్రశంసించారు. రియా కపూర్ కూడా ఈ ఫోటోలను 'లవ్లీ' అని ట్యాగ్ చేసింది. ఒక తెల్ల చీర - అలియా భట్! అజేయమైన అమ్మాయి అంటూ ఆలియా గంగూబాయి కతియావాడి సినిమాను ప్రమోట్ చేస్తున్న విధానాన్ని ఎవరో ఒక అభిమాని గుర్తు చేసుకున్నారు. గంగూభాయిగా నటనకు ఆలియా జాతీయ చలనచిత్ర అవార్డును అందుకున్న సంగతి తెలిసిందే. మొత్తం కపూర్ కుటుంబం ఈ కార్యక్రమానికి హాజరు కాగా, ఆలియా తల్లిదండ్రులు మహేష్ భట్ - సోనీ రజ్దాన్ కూడా వేడుకలో పాల్గొన్నారు. ఆలియా సోదరి షాహీన్



కూడా తన తల్లిదండ్రులతో కలిసి వేడుకకు విచ్చేసింది. ఈవెంట్ రణబీర్ కపూర్ తన మామగారైన మహేష్ భట్ ని వేడుకలో హగ్ చేసుకుని పలకరించడం కనిపించింది. వీరితో పాటు కరీనా కపూర్, సైఫ్ అలీ ఖాన్, కరిష్మా కపూర్, నీతూ కపూర్, రిద్ధిమా కపూర్ షానీటు కరీనా కపూర్, సైఫ్ అలీ ఖాన్, కరిష్మా కపూర్, నీతూ కపూర్, రిద్ధిమా కపూ, రేఖ, విక్కీ కౌశల్, ఆదార్ జైన్, సంజయ్ లీలా భన్సాలీ, రితీష్ - జెనీలియా దేశ్‌ముఖ్, జాకీ భగ్నానీ, టైగర్ ష్రాఫ్, శర్వరి, హుమా ఖురేషీ, ఆదిత్య రాయ్ కపూర్, ఫర్హాన్ అక్తర్, ఆకాంక్ష మల్హోత్రా సహా చాలామంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# రాశి ఖన్నా ఒంపుసొంపుల ఖిల్లా!



రాశి ఖన్నా తన కెరీర్ బెస్ట్ ఫేజ్ ని ఆస్వాధిస్తోంది. ఈ బ్యూటీ అగ్ర హీరోల సరసన అవకాశాలు దక్కించుకోలేకపోయినా కానీ నిరాశ చెందక తనవైపు వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటోంది. ఇటీవలే %-%సబర్మతి రిపోర్ట్%-% లాంటి విమర్శకుల ప్రశంసలు పొందిన కాన్సెప్ట్ బేస్డ్ చిత్రంలో రాశీ నటించింది. అంతకుముందు రాజ్ అండ్ డీకే రూపొందించిన బ్లాక్ బస్టర్ సిరీస్ %-%ఫర్జీ%-%లో, సిద్ధార్థ్ మల్హోత్రా %-%యోధ%-%లోను తన నటనకు ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం వరుసగా క్రేజీ వెబ్ సిరీస్‌లు, సినిమాల్లో నటించేందుకు రాశీ సన్నాహకాల్లో ఉందని సమాచారం. సిద్ధు జొన్నలగడ్డ %-% తెలుసు కదా%-% అనే తెలుగు చిత్రంలో నటిస్తున్న రాశీ... టిఎంఇ (విక్రాంత్ మాస్సే) అనే హిందీ చిత్రంలోను నటిస్తోంది. %-%అగథియా%-% ప్రస్తుతం చిత్రీకరణలో ఉంది. టిఎంఇ, అగథియా కూడా కాన్సెప్ట్ బేస్డ్ చిత్రాలేనని తెలుస్తోంది. తమిళ చిత్రం అగథియాలో జీవా, అర్జున్ లాంటి స్టార్లతో కలిసి నటిస్తోంది. మరోవైపు రాశీ తనలోని గ్లామర్ ఎలివేషన్ తో టీజ్ చేయడంలో తగ్గేదే లే అంటోంది. ఇటీవల కొన్ని బోల్డ్ ఫోటోషూట్లతో అభిమానుల హృదయాలను కొల్లగొట్టింది ఈ బ్యూటీ. తాజాగా రాశీ ఖన్నా షేర్ చేసిన ఫోటోషూట్ వైరల్‌గా మారుతోంది. బ్లాక్ డ్రెస్ లో రాశీ ఒంపుసొంపుల వడ్డనలు యూత్ కి గిలిగింతలు పెడుతున్నాయి. రాశీ ఒంపు సొంపుల ఖిల్లా అదుర్స్ అంటూ యువతరంలో ఒకటే చర్చ సాగుతోంది. రాశీ అల్ట్రా స్టైలిష్ అవతార్ కి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ అవుతోంది.

# మోడ్రన్ అప్సరసలా రెజీనా మెరుపులు

సౌత్ లో గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న అందాల భామ రెజీనా కసాండ్ర. ఈ అమ్మడు 2005లో నటిగా కెరియర్ స్టార్ట్ చేసింది. అయితే 2010లో శివ మనసులో శృతి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. నెక్స్ట్ సందీప్ కిషన్ కి జోడీగా రొటీన్ లవ్ స్టోరీ అనే మూవీలో చేసింది. ఈ సినిమాలు ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. అయితే రవితేజకి జోడీగా చేసిన 'పవర్', సాయి ధరమ్ తేజ్ మొదటి సినిమా 'పిల్లా నువ్వు లేని జీవితం' రెజీనాకి కమర్షియల్ బ్రేక్ ఇచ్చాయి. ఈ సినిమాల తర్వాత అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోలేదు. వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. అలాగే మాతృభాష తమిళంలో కూడా మంచి ఛాన్స్ లు అందుకుంది. ఆమె చివరిగా తెలుగులో 'ఎవరు' అనే మూవీతో సూపర్ హిట్ అందుకుంది. ఆ తరువాత చెప్పుకోదగ్గ మూవీస్ పడలేదు. తమిళంలో కూడా వరుసగా సినిమాలు చేస్తోన్న స్టార్ హీరోలతో జోడీ కట్టే అవకాశాలు మాత్రం రావడం లేదు. రీసెంట్ గా తెలుగులో 'ఉత్సవం' అనే మూవీతో రెజీనా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ పెద్దగా మెప్పించలేదు. అజిత్ 'విడాముయార్చి' సినిమాలో రెజీనా కీలక పాత్రలో నటించింది. హిందీలో గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాబీ డియోల్ హీరోగా తెరకెక్కుతోన్న 'జాట్' మూవీలో నటించింది. అలాగే 'సెక్షన్ 108', 'ఫ్లాష్ బ్యాక్' అనే హిందీ సినిమాలు పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇలా ఈ బ్యూటీ చేతిలో నాలుగు సినిమాలున్నాయి. ఇదిలా ఉంటే ఈ రోజు రెజీనా కసాండ్రా బర్త్ డే సందర్భంగా సోషల్ మీడియాలో చాలా మంది ఆమెకి విషెస్ చెబుతున్నారు. IIFA ఉత్సవం ఇన్ స్టాగ్రామ్ పేజీలో రెజీనా గ్లామరస్ ఫోటోని షేర్ చేసి బర్త్ డే విషెస్ చెప్పారు. ఈ ఫోటోలో అమ్మడు చాలా కలర్ ఫుల్ గా ఉంది. వైట్ కలర్ లాంగ్ ఫ్రాక్ లో అదిరిపోయే అందంతో కట్టిపడేస్తోంది. చూడగానే మోడ్రన్ అప్సరసలా రెజీనా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. హీరోయిన్ గా ఛాన్స్ లు తగ్గిన రెజీనా తన టాలెంట్ తో విభిన్న క్యారెక్టర్స్ చేస్తూ దూసుకుపోతోంది. గ్లామర్ రోల్స్ కి కూడా రెజీనా పెర్ఫెక్ట్ ఛాయస్ అని ఈ ఫోటోలు చూస్తుంటే అనిపిస్తోంది.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com